ఒక్క దేవుడా?
లేక
అనేక దేవుళ్లా?

'కలైమామని' బిరుదు గ్రహీత

అబ్దుల్లాహ్ అడియార్

MASFOT
Raise Yourself To Help Mankind
NABA
MAS FOUNDATION TRUST

MAS Foundation Trust
19 Thacker Street
Purasawalkam
Chennai 600 084
88388 92393

TELUGU OTPT

దేవుడు (అల్లాహ్) విశ్వాన్ని సృష్టించాడు మరియు ఈ క్రింది ముఖ్యమైన మూడు సూత్రాల ప్రకారమే జీవించటానికి, (మొట్ట మొదటి మనిషి) అదమ్ ను భూమిపై స్థిరపరిచాడు.

ప్రళయం రోజు వరకు ఈ మూడు సూత్రాలకు అందరూ తప్పకుండా కట్టుబడి ఉండాలి.


చనిపోయిన తరువాత స్వర్గాన్ని పొందటానికి మీరు మరియు మీ వారసులు తప్పకుండా తెలుసుకోవాలి మరియు అనుసరించాలి. అవి ఇక్కడ ఉన్నాయి.



Monotheism



Prophethood



Life After Death

ఒక్క దేవుడా?

లేక

అనేక దేవుళ్లా?

‘కలైమామని’ బిరుదు గ్రహీత

అబ్దుల్లాహ్ అడియార్



ప్రచురణ

MAS FOUNDATION TRUST
19 **THACKER STREET**
PURASAWALKAM
CHENNAI 600 084
88388 92393

ముందు మాట

ఈ పుస్తక రచయిత అడియార్ గారు తమిళనాడుకు చెందినవారు. ఆయన 70వ మరియు 80వ దశకాలలో భారతదేశం లోని విగ్రహారాధకుల గురించి లోతైన అవగాహన కలిగి ఉన్న ప్రభావవంతమైన వ్యక్తి. పిదప, ఒక సమగ్ర పరిశోధన తర్వాత అతను ఇస్లాం మరియు దాని సూత్రాలను హృదయపూర్వకంగా అంగీకరించారు (ఇస్లాంను స్వీకరించాడు) మరియు తన ప్రజలను ఆ ఏకదైవ ఆరాధన సూత్రం వైపునకు పిలిచారు. అతను ఇస్లాం స్వీకరించిన తర్వాత తన పేరును అబ్దుల్లాహ్ అడియార్‌గా మార్చుకున్నారు.

కలైమామణి'' (తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ గౌరవ బిరుదు) అబ్దుల్లాహ్ అడియార్ గారు పవిత్ర ఖుర్ఆన్ లోని ఏకేశ్వరోపాసన వాక్యాలను జాగ్రత్తగా చదివి, అర్థం చేసుకుని, గ్రహించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న విగ్రహారాధకులందరు కూడా బహుదైవారాధనలో ఉన్న తప్పులన్నింటి గురించి ఆలోచించి, అర్థం చేసుకుని, గ్రహించేలా ఖుర్ఆన్ వాక్యాలను జమచేసి వాటికి తన వ్యాఖ్యానాలను జోడించారు.

ఇస్లాం యొక్క ఏకేశ్వరోపాసన గురించి తెలియజేసే అనేక పుస్తకాలు ఉన్నప్పటికీ, అన్నింటిలోను అబ్దుల్లాహ్ అడియార్ గారి పుస్తకం ప్రత్యేకంగా గుర్తించదగినదిగా నిలుస్తుంది.

ఈ పుస్తకం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, రచయిత ప్రతీదీ ప్రశ్న మరియు జవాబు పద్ధతిలో పొందుపరిచారు, తద్వారా పాఠకులకు సందేశం స్పష్టంగా బోధపడుతుంది.

ఈ పుస్తకం యొక్క అసలు ప్రతి మూడు దశాబ్దాల క్రితం తమిళ భాషలో విడుదలైంది.

ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష మాట్లాడేవారి ప్రయోజనం కోసం దీనిని తెలుగులో విడుదల చేయబడుతున్నది.

చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఏ వయస్సు వారికైనా, ఇవ్వగలిగే అత్యుత్తమ బహుమతి ఇది. ఒకసారి చదివిన తర్వాత, మీరు దీనిని ఇతరులకు కూడా అందించగలరు.

విషయాలు అత్యంత వేగంగా వ్యాపిస్తున్న అధునాతన సాంకేతిక యుగంలో మనము ఉన్నాము కాబట్టి, మేము కూడా ఈ పుస్తకాన్ని ఈ-బుక్ - పీడీఎఫ్ ప్రతిగా విడుదల చేస్తున్నాము. దీనిని ఎవరైనా సత్యాన్వేషకుల కోసం ఏ సోషల్ మీడియా ద్వారానైనా పంపవచ్చు.

ఈ పుస్తక రచయిత మరియు తెలుగు అనువాదానికి సహకరించిన అందరి పనిని అల్లాహ్ స్వీకరించు గాక! వారందరికీ పరలోకంలో ఉన్నతమైన స్వర్గం ప్రసాదించుగాక! అమీన్.

MAS FOUNDATION TRUST

(మాస్ ఫౌండేషన్ ట్రస్ట్)

విషయ సూచిక

1. ఒక్క దేవుడా? లేక అనేక దేవుళ్లా? 6

2. ఇద్దరు దేవుళ్లు లేరా? 13

3. బహుదైవారాధన వేదం 18

4. ఇస్లాం సనాతన ధర్మం 20

5. విగ్రహాలను పూజించవచ్చా? 22

6. చిత్రపటం (విగ్రహం) మీకు ఏకాగ్రతను ఇవ్వగలదా? 26

7. చిత్ర పటాలకు, విగ్రహాలకు శక్తి ఉన్నదా? 28

8. ప్రకృతి శక్తులు దేవుళ్లా? 31

9. దేవుడు మనలోనే ఉన్నాడా? మనమే దేవుడిమా? 36

10. అవతారాలు దేవుడా? 39

11. స్త్రీ దేవతలు ఆమోదయోగ్యమా? 41

12. దేవుడిని విశ్వసించేవారు 44

13. మీ దేవుడు ఎలాంటివాడు? 48

14. దేవునికి సమర్పణలు అవసరమా? 51

15. మీరు పాత ధర్మాన్ని వీడాలనుకుంటున్నారా? 54

అనుబంధం

ముస్లింగా మారడం మరియు ఒక ముస్లింగా జీవించడం ఎలా? 59

గమనిక

ఖుర్ఆన్ వచనాలలో (ఆయతులలో) కనిపించే అల్లాహ్ అనే పదం అరబీ భాషలో సృష్టికర్త అయిన దేవుని పేరు.

1. ఒక్క దేవుడా? లేక అనేక దేవుళ్లా?

ఒక్క దేవుడా? లేక అనేక దేవుళ్ళా? దీని గురించి వాద ప్రతివాదనలు, చర్చలు విజ్ఞత వివేకాలకు కాంతిని ప్రసాదిస్తాయి.

పైన పేర్కొన్న వాటిపై మరింత స్పష్టత కోసం దీనిని ప్రశ్నలు మరియు జవాబుల పద్ధతిలో పరిశీలిద్దాం.

ప్రశ్న: దేవుని గురించి ఇస్లాం చెప్పే సూత్రానికి మరియు ఇతర మతాలు చెప్పే సూత్రానికి తేడా ఏమిటి?

జవాబు: దేవుడు ఒక్కడే అని, అందులో ఎలాంటి సందేహం, అస్పష్టత మరియు అనుమానం లేదు అని ఇస్లాం చెబుతుంది. ఇతర మతాలు అనేక దేవుళ్ళను స్తుతిస్తాయి మరియు వాటిని పూజిస్తాయి.

అయితే ఈ అనేక దేవుళ్ళలో ప్రపంచాన్ని, ప్రకృతిని సృష్టించినవాడు, పోషించువాడు మరియు రక్షించు దేవుడు ఎవరు అని అడిగితే, బహుదైవారాధకులు ఒక్కొక్కరు ఒక్కో సమాధానాన్ని ఇస్తారు మరియు ఒకరు చెప్పేదానితో మరొకరు ఏకీభవించరు.

భారతదేశంలోని ఒక నిర్దిష్ట మతం ప్రకారం 'సృష్టికర్త అయిన దేవుడు' కూడా మరొక దేవునిచే సృష్టించబడ్డాడు. అయితే పవిత్ర ఖుర్ఆన్ లో పూర్తి విశ్వం యొక్క సృష్టికర్త, రక్షకుడు మరియు సంరక్షకుడు అల్లాహ్ అని తెలుపబడినది.

''ఆయనే మీ కోసం భూమిలో ఉన్న సమస్త వస్తువులనూ సృష్టించాడు. తరువాత ఆకాశం వైపుకు ధ్యానాన్ని మరల్చి, తగు రీతిలో సప్తాకాశాలను నిర్మించాడు. ఆయన అన్నీ తెలిసినవాడు''. (ఖుర్ఆన్ 2:29)

''భూమ్యాకాశాలను ప్రప్రథమంగా సృష్టించినవాడు ఆయనే. ఆయన ఏ పనినైనా చేయ సంకల్పించుకున్నప్పుడు దాన్ని 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది''. (ఖుర్ఆన్ 2:117)

''ఆయన ఆకాశాలను, భూమిని సత్యబద్ధంగా సృష్టించాడు. వారు కల్పించే భాగస్వామ్యాలకు (షిర్కుకు) ఆయన అతీతుడు, ఉన్నతుడు''.

(ఖుర్ఆన్ 16:3)

''అన్ని వస్తువులనూ సృష్టించినవాడు అల్లాహ్‌యే. అన్ని వస్తువులకూ సంరక్షకుడు కూడా ఆయనే''. (ఖుర్ఆన్ 39:62)

''ఈ అల్లాహ్‌యే మీ (అందరికీ) ప్రభువు, ప్రతి వస్తువునూ సృష్టించినవాడు. ఆయన తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. మరి మీరు ఎటు తిరిగిపోతున్నారు?''

(ఖుర్ఆన్ 40:62)

దేవుడు ఒక్కడే అని అనడానికి ఖుర్ఆన్‌లో ఇలాంటి ఆధారాలు ఎన్నో ఉన్నాయి. అయితే అనేక దేవుళ్లు ఉన్నారనే వారి వాదనను పటిష్ఠ పరచడానికి ఏదైనా పవిత్ర గ్రంథం ఉన్నదా? అందులో ఇలాంటి సూక్తులు ఏమైనా ఉన్నాయా? అంటే లేదు.

అనేక దేవుళ్ళను ఆరాధించడానికి ఏదైనా గ్రంధం ఉందా? అని పవిత్ర ఖుర్ఆన్ అడుగుతున్నది?

“ఏమిటి, దీనికి మునుపు మేము వారికి ఏదైనా (వేరే) గ్రంథం ఇచ్చి ఉన్నామా? దాన్ని గాని వారు గట్టిగా పట్టుకొని ఉన్నారా?”

(ఖుర్‌ఆన్ 43:21)

“అది కాదు, “మా తాతముత్తాతలు ఒకానొక పద్ధతిపై ఉండటం మేము చూశాము. మేము వాళ్ల అడుగుజాడలలోనే నడుచుకుని సన్మార్గం పొందాము” అని వారు బుకాయిస్తారు.” (ఖుర్‌ఆన్ 43:22)

ఇదే సత్యం! బహుదైవారాధనకు నిదర్శనం ఏమిటంటే "మా పూర్వీకులు అనేక దేవుళ్ళను పూజించేవారు, అలాగే మేము కూడా" పూజిస్తున్నాము. అయితే ఆ ప్రకటన సరైనదేనా? ఎంతమాత్రం కాదు! పూర్వీకులు మరియు పూర్వీకుల కంటే ముందు ఉన్నవారు కేవలం ఒక్క దేవుడిని మాత్రమే పూజించారు. మధ్యలో వచ్చిన వారే బహుదైవారాధనను ప్రవేశపెట్టినారు. అందుచేత, మేము మా పూర్వీకుల బాటలో నడుస్తూ ఎంతో మంది దేవుళ్ళను పూజిస్తున్నాము అన్న మాట నిజం కాదు!

ఎలా?

ఒకవేళ రెండు వేల సంవత్సరాల క్రితం నాటి చరిత్రను మనం పరిశీలిస్తే, అప్పుడు పూజించిన దేవుళ్ళు ఇప్పుడు కనిపించడం లేదు. ఇప్పుడు పూజించే దేవుళ్ళు అప్పుడు లేరు. రోజుకో కొత్త దేవుడు ప్రత్యక్షమవుతున్నాడు. ఇప్పుడు చాలా మంది దేవుళ్ళకు పూజలు జరగడం లేదని, వాటిని పూజించేందుకు ఎవరూ వెళ్లకపోవడంతో ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని వారే స్వయంగా చెబుతున్న వార్త.

వారు (బహుదైవారాధకులు) అనేక దేవుళ్లను ఆరాధించే వారి సూత్రాలపై స్థిరంగా ఉన్నారా అంటే అది కూడా లేదు!

ఉదాహరణకు - దేవుడు లేడని చెప్పే నాస్తికుడితో వారు (బహు దైవారాధకులు) వాదించ వలసి వస్తే, దేవుడు ఉన్నాడని వాదించడం ప్రారంభించి నప్పుడు తమ వాదనను ఎలా ప్రారంభిస్తారు?

ఈ భూమిని ఎవరు సృష్టించారు? విశ్వాన్ని ఎవరు సృష్టించారు? జీవులను పెంచి పోషించేది ఎవరు? "ఇవన్నీ చేసే ఒక గొప్ప శక్తి లేదంటారా?" వారు ఇలా అడగాలి కదా?

వారు (బహుదైవారాధకులు) ఈ విధంగా వాదిస్తారా? ఇవన్నీ చేసే రెండు శక్తులు లేవా? ముగ్గురు ప్రభువులు లేరా?

ఎందుకంటే ఆస్తిక తత్వానికి నాస్తికుడిని వాదనలతో చుట్టి, సత్యాన్ని గ్రహించేలా చేయగల శక్తి ఉంది. బహుదైవారాధనకు ఆ శక్తి అస్సలు లేదు.

బహుదైవారాధకులు నాస్తికులను అడిగిన ప్రశ్నను మనము వారిని అడిగితే ఆ బహుదైవారాధకులు ఏమి చేస్తారు?

‘‘ఆకాశం నుండి, భూమి నుండి మీకు ఉపాధిని సమకూర్చేవాడెవడు? చెవులపై, కళ్లపై పూర్తి అధికారం కలవాడెవడు? ప్రాణమున్న దానిని ప్రాణములేని దాని నుండీ, ప్రాణములేని దానిని ప్రాణమున్న దాని నుండీ వెలికి తీసేవాడెవడు? సమస్త కార్యాల నిర్వహణకర్త ఎవరు?’’ అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు. ‘‘అల్లాహ్‌యే’’ అని వారు తప్పకుండా చెబుతారు. ‘‘మరలాంటప్పుడు మీరు (దేవుని శిక్షకు) ఎందుకు భయపడరు?

(ఖుర్‌ఆన్:10:31)

ఈ ప్రశ్నలన్నీ పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ను ఆనాటి బహుదైవారాధకులను ప్రశ్నించమని చెప్పినవి. దాదాపు 1450 సంవత్సరాల క్రితం నాటి బహుదైవారాధకులు ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోయారు మరియు నేటి బహుదైవారాధకులు కూడా సమాధానం చెప్పలేరు.

ఆచరణలోనూ నేటి బహుదైవారాధకులు సైతం, వారికి ఏదైనా ఆపద వచ్చిపడినప్పుడు లేదా పీడించబడినప్పుడు ఏమంటారు?

వెంటనే, ''పైన దేవుడున్నాడు, ఆయనే చూసుకుంటాడు'' అని అంటారు. వారు ''ఇద్దరు దేవుళ్ళు, అయిదుగురు దేవుళ్ళు ఉన్నారు మరియు మేము ఫిర్యాదు చేస్తే వారు మిమ్మల్ని చూసుకుంటారు'' అని అనరు!

దీనినే పవిత్ర ఖుర్ఆన్ తనదైన శైలిలో చెబుతుంది.

''- ఇప్పటికీ మీకేదైనా కష్టంవస్తే మీరు ఆయనకే మొరపెట్టుకుంటారు.

(ఖుర్ఆన్ 16:53)

దేవుడు ఒక్కడే అని సూత్రప్రాయంగా అంగీకరించే ఇతర విచిత్రమైన బహుదైవారాధకులు కూడా ఉన్నారు. ఆచరణాత్మకంగా వారు చాలా మంది దేవుళ్లను నమ్ముతారు మరియు ఆరాధిస్తారు.

దేవుడు ఒక్కడే! ఒక్కటిగా ఉండండి!

(తిరుమంత్రం, తిరుమూలర్)

దేవుడు నిన్ను ఆశీర్వదించు గాక!

వారు అలాంటి పాటలన్నీ పాడతారు కానీ ఆచరణలో వారు అనేక దేవుళ్ళను పూజిస్తారు. అన్ని మతాలు నేటి వరకు అయోమయ స్థితిలో

ఉన్నాయి, కానీ ఇస్లాం మాత్రం దేవుడు ఒక్కడే అనే వాస్తవంలో ఎలాంటి మార్పు చెందలేదు మార్పు చెందదు కూడా.

* సూత్రప్రాయంగా దేవుడు ఒక్కడే.

* ఆచరణాత్మకంగా కూడా దేవుడు ఒక్కడే అని ఇస్లాం స్పష్టంగా చెబుతోంది.

మీరు ఎప్పుడైనా మంచు ప్రదేశాలు - ధృవప్రాంతం - పర్వత ప్రాంతం - నదీతీర ప్రాంతం - తీరప్రాంత గ్రామాలు - ఎడారి భూమి మొదలగు ప్రదేశాలలో నివసించే ఎవరైనా ముస్లింను కలిసినప్పుడు, మీకు ఎంత మంది దేవుళ్ళు ఉన్నారు లేదా మీరు ఎంత మంది దేవుళ్ళను పూజిస్తారు? అని అడగండి.

అలా అడిగినప్పుడు అందరూ ముక్త కంఠంతో ఒకే సమాధానం ఇస్తారు -

"- ఏకైక ఆరాధ్యుణ్ణి మాత్రమే ఆరాధిస్తాము...." (ఖుర్ఆన్ 2:133)

"మీ అందరి ఆరాధ్య దైవం ఒకే ఆరాధ్య దైవం. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేడు....." (ఖుర్ఆన్ 2:163)

"అల్లాహ్ (మాత్రమే నిజానికి ఆరాధ్య దైవం). ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేనేలేడు_____" (ఖుర్ఆన్ 2:255)

"- ఆరాధ్యుడగు అల్లాహ్ ఒక్కడు మాత్రమే....." (ఖుర్ఆన్ 4:171)

"- వాస్తవానికి ఒక్కడైన అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేడు, ..." (ఖుర్ఆన్ 5:73)

"- ఆయనే ఒకే ఒక్కడైన ఆరాధ్య దేవుడు, ..." (ఖుర్ఆన్ 6:19)

"- మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేడు,___" (ఖుర్ఆన్ 7:65)

''భూమ్యాకాశాలకు ప్రభువు ఎవరు?'' అని వారిని అడుగు. ''అల్లాహ్‌యే'' అని వారికి చెప్పు...'' (ఖుర్‌ఆన్ 13:16)

''- ఇద్దరు ఆరాధ్య దైవాలను కల్పించుకోకండి. ఆరాధ్య దైవం మటుకు ఆయన ఒక్కడే., (ఖుర్‌ఆన్ 16:51)

''నేనూ మీలాంటి మానవ మాత్రుణ్ణే. (కాకపోతే) 'మీ అందరి ఆరాధ్యదైవం ఒకే ఆరాధ్య దైవం' అన్న సందేశం (వహీ) నా వద్దకు పంపబడుతుంది. (ఖుర్‌ఆన్ 18:110)

పవిత్ర ఖుర్‌ఆన్ లోని ఇటువంటి అనేక వాక్యాలు "దేవుడు ఒక్కడే" అని నొక్కి చెబుతున్నాయి. కాబట్టి, ఇస్లాం ధర్మం స్పష్టత, సత్యం మరియు మహిమ కలిగి ఉన్నది.

తల వంచి, రెండు చేతులూ పైకెత్తి ఒక్క దేవుడిని మాత్రమే మనసులో ఉంచుకుని పూజించే వారు ముస్లింలు.

2. ఇద్దరు దేవుళ్లు లేరా?

ప్రశ్న: ఇతర మతానికి చెందిన నా స్నేహితుడు ఇలా అడిగాడు, "మనకు ఒక్కడే దేవుడు ఎందుకు ఉండాలి? ఇద్దరు లేదా ముగ్గురు దేవుళ్ళు ఉండడంలో తప్పు ఏమిటి?"

సమాధానం: "దేవుడిని ఉండనివ్వండి?" ఏమిటీ? దేవుడు పుష్పమా? లేక ఏదైనా సరుకా?" ఒకటికి బదులుగా ఇద్దరు లేదా ముగ్గురు దేవుళ్ళను ఎంచుకుందాం" అనడానికి? దేవుడు మీకు నచ్చిన ఒక వస్తువా?

"దేవుడిని ఎంచుకోవడం" అనేది ఆస్తికత్వానికి వ్యతిరేకం. ఆస్తికత్వం అంటేనే "జీవరాశులన్నింటితో సహా సమస్త విశ్వాన్ని సృష్టించినవాడు దేవుడు" అని విశ్వసించటం.

మనిషి తన ఊహ ప్రకారమే దేవుడిని సృష్టించుకున్నాడని నాస్తికుడు ఎందుకు వాదిస్తాడు? మరొక వైపు ఇద్దరు లేదా ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ దేవుళ్లను "ఎంచుకోవచ్చు" లేదా "ఉంచుకోవచ్చు" అని మరొక పక్షం ప్రతిపాదిస్తుంది.

దేవుడిని ఒక్కడిగా కాకుండా ఇద్దరు, ముగ్గురు లేదా అనేక మందిగా లెక్కించే వారిని నిశితంగా పరిశీలించండి.

వారు తమ దేవుళ్లలో ప్రతి ఒక్కరికి ఎక్కువ శక్తి ఉందని నిర్ధారించడానికి కథలు అల్లుతారు. తరువాత వారి మధ్య పోటీ పెరిగి ఒక దేవుడి కంటే మరొక దేవుడు గొప్ప అని నిరూపించటానికి నమ్మశక్యంగాని కట్టు కథలు అల్లుతారు.

కొన్ని పురాణాలలో ఒక దేవుడు మరొక దేవునితో యుద్ధం చేయడం - యుద్ధభూమిలో పోరాడటం వంటి అసత్యపు కథలు ఉన్నాయి. ఒక దేవుడు ఓడిపోవడం మరియు మరొక దేవుడు గెలవడంతో కథను ముగిస్తారు, ప్రత్యర్థులు దీనిని "అబద్ధం" అని అంటారు మరియు ఒకరినొకరు అవమానించుకునేటటువంటి కథనాలు మరియు చర్చలు వెలువడుతాయి. పరిణామ ఫలితం? భక్తుల మధ్య గొడవలు, కొట్లాటలు, హత్యలు కూడా జరిగాయని చరిత్ర చెబుతోంది.

భారతదేశ చరిత్రలో, ముఖ్యంగా దక్షిణ భారతదేశ చరిత్రలో "శైవుల-వైష్ణవుల" పోరాటం చాలా ముఖ్యమైనది. ఈ పోరాటం కారణంగానే విష్ణువును విశ్వసించిన వైష్ణవుడు, రామానుజర్ శిష్యుడైన కూర్తళ్వాన్, కళ్ళను పొడిచి బయటకు తీయబడ్డాయి.

శైవమత చరిత్ర ప్రకారం, సామన-శైవ యుద్ధంలో సామన నుండి శైవమతానికి మారినందుకు అప్పార్ అలియాస్ తిరునావుకారసర్‌ను బండరాయితో కట్టి సముద్రంలో పడవేశారు.

అదేవిధంగా జ్ఞానసంబందర కాలంలో ఎనిమిది వేల మంది జైనులను ఉరి కంబాలకు వేలాడదీసి వారి ప్రాణాలు తీశారని ఒక చారిత్రక నివేదిక ఉన్నది. ఇవన్నీ చదివిన ఇంగిత జ్ఞానం కలిగినవారు మరో దిక్కుమాలిన నిర్ణయానికి వస్తారు. దేవుడు వద్దు, ధర్మమూ వద్దు అనే నాస్తిక స్థితికి వారు చేరుకుంటారు.

అనేక దేవుళ్ళను స్వీకరించే ఒకే ధర్మంలోనివారు తమ దేవుళ్ళకు విలువ పెంచాలని, ఆ దేవుళ్ళకు ప్రేమ, పెళ్లి, సంతానముల కథలు కల్పించాలని భావిస్తారు! పరిణామ ఫలితం?

* వారు దేవుడిని - సామాన్య మానవుల స్థాయికి చేరుస్తారు.

మరికొందరు - దుర్భాషలాడువారు — విషపూరిత స్వభావం గలవారు - దేవుడిని స్త్రీలోలుడుగా అభివర్ణిస్తారు. వాళ్ళు అబద్ధపు మరియు శృంగారపు కథలు అల్లినారు మరియు రచించినారు. దీని పర్యవసానం?

* దేవుడు తన గౌరవప్రదమైన మరియు మహిమాన్వితమైన స్థితి నుండి మానవ స్థాయికి తగ్గి పోయాడని వారు వివరిస్తారు.

ఈ శృంగార కథలు చదివినవారు ‘‘దేవుడు ఇలాగే ఉంటాడా?’’ అని అడుగుతారు. దానిని పరిగణనలోకి తీసుకుని, "ఈ దౌర్భాగ్యపు మనిషి కంటే దేవుడు కూడా ఏమీ తక్కువ లేడు" అనేలా వారు తయారవుతారు.

ఒకే దేవుడిని విశ్వసించే వారిలో నాస్తికులు "అత్యధికంగా" కనిపించరు.

* బహుదైవారాధకులలో నుండి, నాస్తికులు తుఫానులా ఉద్భవించారు. వారు మళ్ళీ మళ్ళీ మరింత ఎక్కువగా కనిపిస్తారు.

కాబట్టి బహుదైవారాధన నాస్తికత్వానికి మూలం మరియు ఆరంభం మరియు వాస్తవానికి ఇదియే సర్వోచ్ఛ సత్యం.

ఒక్క దేవుణ్ణి మాత్రమే విశ్వసించే ఇస్లాం, దేవుని గురించి స్వచ్ఛమైన మరియు ఉన్నతమైన వ్యాఖ్యానాన్ని కలిగి ఉండటం గమనించవచ్చు.

‘‘అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు. (ఖుర్ఆన్ 1:3)

‘‘ఆయనకు భాగస్వాములెవరూ లేరు. (ఖుర్ఆన్ 6:163)

‘‘అల్లాహ్‌కు సంతానం కలదని వీళ్ళు అంటున్నారు. (ఇలాంటి మాటలకు) ఆయన అతీతుడు, పవిత్రుడు. (ఖుర్ఆన్ 2:116)

‘‘ఆయనే మీ కోసం భూమిలో ఉన్న సమస్త వస్తువులనూ సృష్టించాడు. (ఖుర్ఆన్ 2:29)

“అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో.

(ఖుర్ఆన్ 1:1)

“ఎప్పటికీ మిగిలి ఉండేది ఘనత, గౌరవం గల నీ ప్రభువు అస్తిత్వం మాత్రమే. (ఖుర్ఆన్ 55:27)

“ప్రతిఫల దినానికి (అంటే ప్రళయ దినానికి) యజమాని. (ఖుర్ఆన్ 1:4)

“నిశ్చయంగా అల్లాహ్ ఆకాశాలలో, భూమిలో ఉన్న రహస్యాలను ఎరిగినవాడు. నిశ్చయంగా గుండెల్లోని గుట్టును సయితం ఆయన ఎరిగినవాడు. (ఖుర్ఆన్ 35:38)

“నిశ్చయంగా అల్లాహ్ అన్నింటిపై అధికారం కలవాడు. (ఖుర్ఆన్ 16:77)

“అల్లాహ్‌కు తప్ప ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వారెవరికీ అగోచర జ్ఞానం లేదు. (ఖుర్ఆన్ 27:65)

నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతిదీ తెలుసు. (ఖుర్ఆన్ 9:115)

“సిగ్గుమాలిన పనులు చెయ్యమని అల్లాహ్ ఎన్నటికీ ఆజ్ఞాపించడు.

(ఖుర్ఆన్ 7:28)

“అల్లాహ్ మీకు సౌలభ్యాన్ని సమకూర్చదలుస్తున్నాడేగాని మిమ్మల్ని కష్టపెట్టదలచటం లేదు. (ఖుర్ఆన్ 2:185)

“అల్లాహ్ మిమ్మల్ని శాంతి నిలయం వైపుకు పిలుస్తున్నాడు.

(ఖుర్ఆన్ 10:25)

ఇస్లాం దేవుని గురించి ఇటువంటి ఉత్కృష్టమైన మాటలను ప్రస్తావిస్తుంది. వీటిని చదివినప్పుడు, మనకు ప్రగాఢమైన భక్తి మరియు భయానుభూతి కలుగుతుంది.

* గౌరవనీయ దేవుడు.

* యోగ్యత గల భక్తుడు.

పైన పేర్కొన్న రెండు స్థితులు ప్రస్ఫుటమవుతాయి. ఒక్క దేవుడిని ఆరాధించినప్పుడు మాత్రమే ఆరాధించేవారికి మరియు ఆరాధించబడిన దేవునికి స్వచ్ఛమైన మరియు గౌరవప్రదమైన స్థానం లభిస్తుంది.

*ఒకే దేవుడు సత్యం! అందుకనే ఒక్క దేవుడు మాత్రమే ఉన్నాడని మేము అంటున్నాం.

3. బహుదైవారాధన వేదం

ప్రశ్న: "బహుదైవాలను ఆరాధించే వారికి వేదాలలో ఎలాంటి సాక్ష్యం లేదు" అని మీరు అన్నారు. కానీ బహుదైవారాధకులు కొన్నింటిని తమ గ్రంధాలుగా పేర్కొంటారు కదా? దీనికి మీరు ఏమంటారు?

సమాధానం: వారు తమ గ్రంధాలుగా ఉదహరించేవన్నీ, వేదాలలో ఉన్న ఇస్లామీయ మూల సూత్రాల భావానికి భిన్నంగా ఉన్నాయి.

వేదం తప్పనిసరిగా ప్రామాణికమైన దివ్యవాణి అయి ఉండాలి. స్వచ్ఛమైనదిగా, ఎలాంటి వైరుధ్యం లేకుండా, మార్చలేనిదిగా మరియు ఇస్లామీయ సూత్రం ప్రకారం భూత, వర్తమాన మరియు భవిష్యత్తుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలను కలిగి ఉండాలి.

బైబిల్ ప్రారంభంలో, ప్రవక్తల చరిత్రను కలిగి ఉన్నది మరియు మధ్యలో దేవుడు చెప్పిన వచనాలు కనిపిస్తాయి.

అంతిమ భాగంలో, ప్రవక్త ఏసు చరిత్ర మరియు ఆయన బోధన గురించి చర్చించబడుతుంది.

హిందూ ధర్మంలోని నాలుగు వేదాలు దేవుని కొరకు ఋషులు వ్రాసిన శ్లోకాలు మరియు స్తోత్రాలు అని అంటారు.

భగవద్గీత కూడా మానవునిగా అవతరించిన శ్రీ కృష్ణుడు పలికిన మాటలుగా కనిపిస్తుంది.

కానీ మానవునిగా జన్మించని దేవుడు అల్లాహ్ తన మాటల రూపంలో ప్రసాదించిన పరుశుద్ధ గ్రంథమే పవిత్ర ఖుర్ఆన్.

పవిత్ర ఖుర్ఆన్ లో "దేవుడు (అల్లాహ్) ఒక్కడే మరియు ఇతర ఏ దేవుళ్ళు లేరు" అని చెప్పబడింది.

మనం ఒక సందేశాన్ని నిశితంగా పరిశీలించాలి. చాలా మంది బహుదైవారాధకులు చూపే వేదాలు కూడా ‘‘దేవుడు ఒక్కడే’’ అనే విషయాన్ని తిరస్కరించటం లేదు. అవి దానికి వ్యతిరేకంగా వాదించడానికి ముందుకు కూడా రావడం లేదు.

ఇప్పటికీ ప్రయత్నించండి, దాని గురించి వాదించడానికి బహు దైవారాధకులను పిలవండి. వారు ఈ చర్చకు రారు. ఒకవేళ వచ్చినా వాళ్ళు ఓడిపోతారు. ఎందుకంటే తాము ఆధారపడిన సూత్రం సత్యమైనదని వారికి సంపూర్ణ విశ్వాసం లేదు. సంపూర్ణ విశ్వాసం లేకుండా వాదించువారు గెలవలేరు.

ఇస్లామీయ చరిత్ర అనేది ఏకేశ్వరోపాసన మరియు బహుదైవారాధన మధ్య వాదన మరియు పోరాటము.

4. ఇస్లాం సనాతన ధర్మం

ప్రశ్న: ఇది కొత్త వార్త! మీరు దీని గురించి వివరణాత్మకంగా తెలుపండి.

జవాబు : ''ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం అరబ్బు దేశంలో ప్రత్యక్షమై ఒక కొత్త దేవుణ్ణి మరియు ఒక కొత్త ధర్మాన్ని స్థాపించాడు'' అని అనుకోవడం పొరపాటు.

మక్కాలో అల్లాహ్‌ను ఆరాధించడానికి మొట్ట మొదటి ప్రార్థనా స్థలం స్థాపించబడినది. ఆ అరబ్బు ప్రజలు తమ పేర్లలో అబ్దుల్లాహ్ (అల్లాహ్ యొక్క భక్తుడు) అనే పేరును కూడా పెట్టుకునేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తండ్రి పేరు కూడా అబ్దుల్లాహ్ యే.

కానీ అరబ్బు ప్రజలు ఆ ఒక్క దేవుడైన అల్లాహ్ తో పాటు అనేక దేవుళ్లను పూజించడం ప్రారంభించారు. ఆ అరబ్బు ప్రజలు కాలం గడిచేకొద్దీ విగ్రహాలు లేని ఆ ప్రార్థనా స్థలంలో అనేక విగ్రహాలను పెట్టి వారందరూ ఉప దేవుళ్లనియు మరియు సహ దేవుళ్లనియు అన్నారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారు - దేవుని దయతో - వారితో చర్చలు జరిపి, ఒక్క దేవుడిని మాత్రమే ఆరాధించమని హెచ్చరించి, అందరినీ దేవుని మార్గము పైకి తీసుకురావడానికి ప్రయత్నించడం ఆ అనేక దేవుళ్ళకు వ్యతిరేకముగా ఉండినది.

నేడు మన (భారత) దేశంలో మరియు ప్రపంచంలోని (చాలా ఇతర దేశాలలో) ప్రజలు అనేక దేవుళ్ళను ఆరాధిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా, ఈ

రోజు ఇస్లాం యొక్క మూల విధి ఏమిటంటే వారందరిని ఒకే దేవుడిని ఆరాధించటానికి ఆహ్వానించటం.

మనం ఈ పని చేస్తున్నప్పుడు అనేక దేవుళ్ళ ఆరాధకులు వేరే విధంగా వస్తారు. వారు మా మతం సహనంతో కూడుకున్నదని మరియు ఆమోదయోగ్యమైనదని మరియు "మేము మీ అల్లాహ్ ను కూడా మా దేవుళ్లతో పాటు చేర్చుకుంటాము" అని మర్యాదపూర్వకంగా చెబుతారు.

కానీ ఒకే దేవుడిని ఆరాధించాలనే ధార్మిక సిద్ధాంతం కలిగి ఉన్నవారు మాత్రం ఈ విషయాన్ని అంగీకరించలేదు మరియు భవిష్యత్తులో కూడా దీనిని అంగీకరించరు.

ప్రవక్తల చరిత్రను జాగ్రత్తగా పరిశీలించండి, వారు ఒకే దేవుణ్ణి ఆరాధించడం వదిలిపెట్టిన వారికి వ్యతిరేకంగా పనిచేశారు మరియు అనేక దేవుళ్ళను ఆరాధించడం గురించి హెచ్చరించారు. హెచ్చరించే ప్రవక్తల పరంపర, ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) కాలంతో ముగుస్తుంది మరియు ఆ తర్వాత, బహుదైవారాధనకు వ్యతిరేకంగా ధార్మిక సిద్ధాంతాన్ని వ్యాప్తి చేసే బాధ్యత ప్రవక్త మార్గాన్ని విశ్వసించే వారిపై ఉన్నది (అంటే మనపై).

5. విగ్రహాలను పూజించవచ్చా?

ప్రశ్న: కొందరు చర్చ నిమిత్తం ప్రశ్నిస్తారు. ఒకరు ఒక ఆరాధ్యుడిని అనగా ఒకే దేవుడిని స్వీకరిస్తారు. అయితే అతడు ఆ ఒక్క దేవుడిని చిత్రపటం - విగ్రహం ద్వారా పూజించవచ్చా?

జవాబు: అలా పూజించే ముందు అతడు మన ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

1. ప్రతిమగా (విగ్రహముగా) చేసిన దేనినైనా ఆరాధించేవారు, దానిని ఎప్పుడైనా సజీవంగా చూశారా?
2. ఆరాధించేవారిని విడిచిపెట్టండి. వాటి (ఈ చిత్రపటాలు - విగ్రహాలు) తయారు చేసినవారు ఆ దేవుళ్లను ప్రత్యక్షంగా చూశారా?

మీరు ప్రత్యక్షంగా చూడని వస్తువును గీసి విగ్రహంగా చెక్కితే దానిని ఊహాతీతం అంటారు!

* దేవుడిని ప్రత్యక్షంగా చూడని వారు, వాటిని చిత్రపటాలుగా గీయడం మరియు వాటిని విగ్రహాలుగా చెక్కడం ''అబద్ధము'' అవుతుంది!

* ఇస్లామీయ ధర్మశాస్త్రము అనుసారం, వ్యక్తిగతంగా ఎవ్వరూ దేవుడిని చూడలేరు: ఆయన అగోచరుడు.

* ఇస్లాం ఈ పనిని కేవలం"అబద్ధము" అని మాత్రమే కాకుండా, మన కోరిక మేరకు, మనము చూడలేని దేవుడి ప్రతిమను తయారు చేయడాన్ని ఒక 'పాపము'గా పరిగణిస్తుంది.

* ఇలా చేయడం, హత్య మరియు దొంగతనం కంటే ఘోరమైన పాపము అనియే కాకుండా, దేవుని గురించి అబద్ధం కల్పించడం అవుతుంది కాబట్టి, ఇస్లాం దానిని "క్షమించలేని పాపము" గా నిర్ధారిస్తుంది.

దేవుడు మానవుని ఊహతో సృష్టించబడ్డాడని, ఈ విగ్రహాలు మరియు చిత్రపటాలు దానికి అవును అని చెప్పడానికి నిదర్శనముగా ఒకే ఒక మార్గమని నాస్తికులు అంటారు. ఎలాగైతే నాస్తికత్వము క్షమించరాని పాపమో, అదేవిధముగా దేవుడిని విగ్రహముగా లేదా చిత్రపటముగా తయారు చేయడము కూడా క్షమించరాని పాపమే!

పూర్తి విశ్వాన్ని (భూమి, పర్వతాలు, అంతరిక్షం, సూర్యుడు, సౌర కుటుంబాలు, పాలపుంతలు, మొదలైనవి) మరియు జీవరాశులన్నింటిని నియంత్రించే (అత్యంత గొప్ప శక్తి గల) దేవుని కొరకు, పెద్ద బండరాయితో ఒక విగ్రహాన్ని చెక్కడం మరియు ఒక వ్యక్తి యొక్క ఊహ ప్రకారం ఒక చిత్రపటాన్ని గీయడం సరైనదేనా?

కావున ఇది ఒక "అబద్ధము" అని, "దేవుని ద్వారా క్షమించరాని పాపము" అని పరిగణించబడటం సరి అయినదే!

పవిత్ర ఖుర్ఆన్ చెబుతోంది:

‘‘తనకు భాగస్వామిగా మరొకరిని కల్పించటాన్ని (షిర్కును) అల్లాహ్ సుతరామూ క్షమించడు. ఇది తప్ప ఆయన తాను కోరిన వారి ఇతర పాపాలను క్షమిస్తాడు. అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పించినవాడు ఘోర పాపంతో కూడిన కల్పన చేశాడు. (ఖుర్ఆన్ 4:48)

‘‘తనకు భాగస్వామ్యం (షిర్క్) కల్పించటాన్ని అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ క్షమించడు. షిర్క్ మినహా తాను కోరిన వారి ఇతర పాపాలను క్షమిస్తాడు.

అల్లాహ్‌కు సహవర్తులుగా ఇతరులను నిలబెట్టినవాడు మార్గభ్రష్టతలో చాలా దూరం వెళ్ళి పోయాడు. (ఖుర్‌ఆన్ 4:116)

ఇంకా ఖుర్‌ఆన్ లోని ఇలాంటి అనేక వచనాలలో "ఆయనతో ఇతరులను భాగస్వాములుగా చేయడం మహా పాపం" అని తెలుపబడినది.

ఇది క్షమించరాని పాపముగా ఎందుకు పరిగణించబడింది? వారు దేవుని విగ్రహాలు మరియు చిత్రపటాలను ఎలా తయారు చేస్తారు? కొందరు చేతులు, కాళ్లు మరియు ముఖాన్ని మానవ రూపంలో ఉంచి నాలుగు చేతులు, ఎనిమిది చేతులు మరియు పదహారు చేతులు ఉన్నాయి అని భ్రమింపజేస్తారు.

అలాగే భారతదేశంలో కూడా కొంతమంది దేవుళ్ల చేతుల్లో ఆయుధాలు ఉంచుతారు. సర్వశక్తిమంతుడికి ఆయుధాలు ఎందుకు? భద్రత కోసమా? లేక ఇతరులను నాశనం చేయటానికా?

* దేవునికి, తాను తలచుకున్న పనిని చేయగల శక్తి ఉన్నది, దేవుని కోసం ఆయుధాలా? అలా చేయడం - ఆయనను బలహీనుడిగా - శక్తి లేని వాడిగా చూపినట్లు కాదా?

* కొంతమంది స్త్రీ దేవతల విగ్రహాలు తయారు చేసేటప్పుడు, స్త్రీ రహస్య భాగాలు చెక్కడం ఎంత పెద్ద పాపము?

ఒక భారతీయ చిత్రకారుడు తాను ప్రేమించిన తన ప్రియురాలిని (రాజుగారి కుమార్తె - రాజవంశస్తురాలును) స్త్రీ దేవతగా చిత్రీకరించాడు. ఒక వ్యక్తి తన ప్రియురాలిని స్త్రీ దేవతగా నమ్మి పూజించడం ఎంత పెద్ద పాపము?

ఒకవేళ నీవు రాయిని చెక్కి ఒక దేవుడి విగ్రహం చేసి, ఒక బొమ్మ గీసి ‘‘ఇతడే దేవుడు’’ అని అంటే ఆ దేవుడికి కోపము వస్తుందా రాదా?

ఉదాహరణకు, ఒక వ్యక్తి మిమ్మల్ని చూడకుండా మీ చిత్రపటాన్ని గీసి మరియు మీ చిత్రపటాన్ని - విగ్రహముగా తయారు చేసి, ఇది మీరే అని అతను అంటే మీకు కోపం వస్తుందా?

ఆ విగ్రహము మరియు చిత్రపటములో మీరు మూడు తలలు, నాలుగు చేతులు మరియు ఎనిమిది కాళ్ళతో ఉన్నారని ఎవరైనా చూపించి నట్లయితే మీకు ఎంతగా కోపం వస్తుంది?

ఎవరైనా మీ అబద్ధపు చిత్రపటమును గానీ మరియు విగ్రహమును గానీ తయారు చేసినప్పుడు నశించిపోయే మానవుడిగా మీరు కోపోద్రిక్తులవుతారా కారా...?

* ఆది మరియు అంతము లేకుండా

* జనన మరణాలు లేకుండా...

* ఎవ్వరూ ఎప్పుడూ చూడలేదు – కంటికి కనిపించనటువంటి గొప్ప శక్తి – సర్వశక్తిమంతుడైన దేవుడు.

ఎవరైనా దేవుడి బూటకపు విగ్రహము లేక చిత్రపటాన్ని తయారు చేయడం "క్షమించరాని పాపము" కాదా?

6. చిత్ర పటం (విగ్రహం) మీకు ఏకాగ్రత కలిగించగలదా?

ప్రశ్న: ''ఆలోచనలను అదుపులో పెట్టడానికి - ఆరాధనలో, ధ్యానంలో ఏకాగ్రత పెట్టడానికి'' దేవుడు ఒక చిత్ర పటం రూపంలో సృష్టించబడ్డాడని వారు అంటున్నారు!

జవాబు: ముస్లింలు వేల సంవత్సరాలుగా ఆచరణాత్మకంగా దీనిని అబద్ధం అని నిరూపించారు...

ఉత్తర ధ్రువం నుండి దక్షిణ ధృవం వరకు ఒక చివర నుండి మరొక చివర వరకు ఎటువంటి విగ్రహం లేదా చిత్ర పటం లేకుండా 200 కోట్ల (2 బిలియన్) ముస్లింలు ఆరాధిస్తారు! వారు కూడా ఆధ్యాత్మిక ధ్యానంలో ఉన్నారు! కాబట్టి మీ ఎదురుగా చిత్రపటం లేదా విగ్రహం ఉంటేనే మనసు ఏకాగ్రచిత్తం అవుతుందనే విషయం అబద్ధం.

ఒక ఓడ సముద్రం మధ్యలో ప్రయాణిస్తున్నప్పుడు తుఫాను ఆ ఓడను సమీపిస్తోంది. అందరూ నీటిలో మునిగి చనిపోయే భయంకరమైన పరిస్థితి కనిపిస్తోంది. ఓడలో చిత్రపటమూ లేదు, విగ్రహమూ లేదు. వారు ఏమి చేస్తారు? వారు విగ్రహము, చిత్రపటము లేకుండా మనస్ఫూర్తిగా ప్రార్థించకుండా ఉంటారా? వారు ప్రమాదాన్ని చూసి స్పందించరా?

ఒకవేళ మీరు ఎన్నో దేశాల ఇతిహాసాలు - పురాణాలు చూసినట్లయితే, మహా ఋషులు విగ్రహాలు లేకుండా ఒంటరిగా కూర్చుని ప్రార్థించారని - ధ్యానించారని తెలుపబడినది కదా?

* కాబట్టి, ఒక చిత్రపటం లేదా విగ్రహం ఉంటేనే, మనస్సు ఏకాగ్రతతో ఉండి, దేవుని ఆరాధనలో లీనమవుతుంది అనడం ఒక అబద్ధం.

7. చిత్ర పటాలకు విగ్రహాలకు శక్తి ఉన్నదా?

ప్రశ్న: విగ్రహాలు శక్తివంతమైనవని కొందరు నమ్ముతారు?

సమాధానం: కానీ నిజం కాదు. ఈ విగ్రహాలను దొంగలు దొంగిలించి విదేశాలకు విక్రయిస్తున్నారని వారి స్వంత పత్రికలు వార్తలు ప్రచురించాయి.

భారతదేశంలోని ఒక హిందూ సిద్ధుడైన తావతిరు బ్రహ్మానంద స్వామి (1852 - 1929) తన "విగ్రహారాధన యొక్క ఖండన" అను పుస్తకములో విగ్రహాల శక్తిహీనత గురించి మాట్లాడారు. "విగ్రహాలలో ఎలాంటి శక్తి ఉండదు".

కొన్ని ప్రముఖ దేవాలయాల్లో దొంగలు చొరబడి అమూల్యమైన సంపదను దోచుకోవడము మనము చూస్తూ ఉంటాము. ఇంకా కొన్ని దేవాలయాలలో విగ్రహాలు మరియు చిత్రపటాలను (ఇతర మతస్థులు) తలక్రిందులుగా చేసి అపవిత్రం చేయబడిన కథనాలు మనకు తెలుసు.

ఒక చీమ లేదా దోమ కూడా తమపై దాడిని ప్రతిఘటిస్తాయి, కానీ ఈ విగ్రహాలు ప్రతిఘటించలేవు.

విగ్రహాలు నిజంగా శక్తివంతమైనవి అయితే, దొంగలు వాటిని దొంగిలించ డానికి ఆలయంలోకి ప్రవేశించే ముందు, వారు "దొంగలు వస్తున్నారు" అని కాపలాదారులకు, పూజారులకు, ధర్మకర్తలకు, భక్తులకు, పోలీసులకు మొదలైన వారికి హెచ్చరిక చేసి ఉండాల్సింది కదా?

ఇంత హెచ్చరించినా కానీ, దొంగలు విగ్రహాన్ని దొంగిలించి పరిగెత్తునప్పుడు, దొంగల చేతులు మరియు కాళ్ళు ఇరుక్కుపోయి, వారు పరుగెత్తకుండా ఉండాల్సింది కదా?

అలా (మరుసటి రోజు ఉదయం ఇరుక్కుపోయి) నిలబడిన దొంగల వైఖరి చూసినప్పుడు, భక్తిలేని మహాపాపాత్ములలో భక్తి కలిగే అవకాశం ఉంటుంది కదా! ఆ దొంగలలో కూడా అధిక భక్తి కలిగేది మరియు వారు సన్మార్గంలోకి వచ్చేవారు కదా!

ఒకవేళ విగ్రహాలు చాలా శక్తి కలిగి ఉంటే, దొంగల మనసులో దొంగిలించాలనే ఆలోచన రాకుండా ప్రభావితం చేసి ఉండాల్సినది!

ఎన్నో సైన్యాలు ఆలయాల్లోని విగ్రహాలను పగులగొట్టి, ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అప్పుడు ఈ విగ్రహాలు ఎందుకు మౌనంగా ఉన్నాయి?

ఆ విగ్రహాలకు కొద్దిపాటి శక్తి అయినా ఉంటే, కనీసం వాటి ప్రత్యేక సందర్భాలలోనైనా తమ శక్తిని చూపించగలవా?

ఈ శక్తిలేని విగ్రహాలు మనల్ని కాపాడతాయా? మన రోగాలను నయం చేస్తాయా? సంతాన వృద్ధి (సంతానాన్ని) కలిగిస్తాయా? సంపద ఇస్తాయా?

వశిష్ట మాముని ఇలా అనేవారు; విగ్రహాలను పూజించే వారు మరియు యాగాలు, ఉపవాసాలు, దానధర్మాలు మరియు నృత్యాలు చేసేవారు జంతువులు!

కాబట్టి హిందూ ధర్మంలోని ఋషులు కూడా విగ్రహారాధనను వ్యతిరేకించారని మనకు స్పష్టంగా అర్థమవుతుంది.

పాత నిబంధన, క్రైస్తవులు చదివే బైబిల్ మొదటి భాగం, విగ్రహారాధనను వ్యతిరేకించిన చరిత్ర కలిగి ఉన్నది. వీరిలో కొందరు విగ్రహాలను పగులగొట్టిన చరిత్ర కూడా ఉంది. విగ్రహాలకు శక్తి లేదని కూడా ఈ పుస్తకం నిరూపిస్తోంది.

8. ప్రకృతి శక్తులు దేవుళ్లా?

ప్రశ్న: కొంతమంది సూర్యుడు, గాలి, అగ్ని, చంద్రుడు, నక్షత్రాలు మొదలైనవి మన కొరకు అద్భుతమైన శక్తులు అని వాటిని ఆరాధిస్తారు - అది సరియైనదేనా?

సమాధానం: అవి అన్నీ శక్తులు లేదా అద్భుతాలు అయినప్పటికీ, వీటికి కూడా విధ్వంసం ఉన్నది. అంటే అవి నియంత్రణకు లోబడి ఉండే స్వభావం కలిగి ఉన్నాయి.

రాత్రిపూట సూర్యునికి పూర్తి ఆధిపత్యం ఉండదు. ఖగోళ శాస్త్రవేత్తలు చెప్పేదేమిటంటే, సూర్యుడే చివరికి ఒక రోజు ధూళిగామారి చెల్లాచెదురు అయిపోతాడు.

చంద్రుడు, నక్షత్రాలు కూడా వినాశమయ్యేవే అని సైన్స్ ఈనాడు చెబుతోంది.

గాలి మరియు మంటలను కొంత వరకు నియంత్రించవచ్చు. గాలి లేదా అగ్ని అస్సలు లేని ప్రదేశాలు మరియు సమయాలు ఉన్నాయి. (ఖగోళములోని ఖాళీ స్థలం).

కాబట్టి, ఇవన్నీ శక్తివంతంగా ఉన్నప్పటికీ, నియంత్రణకు లోబడి ఉన్నాయి మరియు అవి నిర్వీర్యమైపోతాయి, కాబట్టి అవి మనం ఆరాధించవలసిన శక్తివంతమైన దేవుడు కాలేవు.

మనల్ని ఆశ్చర్యపరిచే ప్రతీదానిని మీరు దేవుడిగా భావించి ప్రార్థించడం లేదా పూజించడం మొదలుపెడితే. లక్షల కోట్ల దేవుళ్ళు దర్శనమిస్తారు. హిందూ ధర్మంలో, మూడు వందల ముప్పై మిలియన్ల (ముప్పై మూడు కోట్ల)

దేవుళ్ళు ఉన్నారని చెప్పబడింది. ఒకవేళ నేను దానిని వ్రాసినట్లయితే, అందులో నాకు ఆశ్చర్యం అనిపిస్తుంది. 33,00,00,000 అని వ్రాస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది.

వారు ఈ సహజ శక్తులను - ముఖ్యంగా నిరాకార శక్తులను (శక్తిని) ప్రార్థిస్తారా లేదా పూజిస్తారా? అది కానే కాదు. వారు ఒక విగ్రహము లేదా చిత్రపటము కూడా తయారు చేసి, దానిని పూజిస్తారు మరియు వేడుకలు కూడా జరుపుకుంటారు. ఇలా చేయడం వలన విగ్రహాల సంఖ్య కూడా లక్షల్లో (కోట్లల్లో) పెరుగుతుంది. ఒక్కో విగ్రహం గురించి ఒక్కో కథ అల్లినదే - మానవ మేధస్సు యొక్క సామర్థ్యానికి మించి కోట్లాది కథలు సృష్టించబడ్డాయి.

ఉదాహరణకు, హిందూ గ్రంధాలలో, కేవలం ముగ్గురిని మాత్రమే ప్రధాన దేవుళ్ళుగా పేర్కొనడం జరిగింది. కానీ ఆ తరువాత (ప్రకృతి) శక్తులను దేవుళ్లుగా చేసుకున్నారు. ఆ తర్వాత జంతువులు, చెట్లు, పక్షులు, నదులు అన్నింటిని దేవుళ్లుగా మరియు విగ్రహాలుగా తయారు చేయడం జరిగినది. ఈ విధంగా ఉద్భవించిన విగ్రహారాధన మరియు బహుదైవారాధన అనే అజ్ఞాన భావనలను తొలగించే జ్ఞానం పవిత్ర ఖుర్ఆనులో అనేకసార్లు తెలుపబడినది. ఇబ్రాహీం అలైహిస్సలాం చరిత్ర గురించి పవిత్ర ఖుర్ఆనులోని ఈ క్రింది వాక్యాలు ఇలా తెలుపుతున్నాయి.

“ఇబ్రాహీము తన తండ్రి ఆజరుతో, “ఏమిటీ, నీవు విగ్రహాలను ఆరాధ్య దైవాలుగా చేసుకుంటున్నావా? నువ్వూ, నీ జాతి వారూ నిస్సందేహంగా స్పష్టమైన అపమార్గానికి గురై ఉన్నారని నాకనిపిస్తోంది” అని పలికిన సందర్భం కూడా స్మరించుకోదగినదే. (ఖుర్ఆన్ 6:74)

“ఈ విధంగానే మేము ఇబ్రాహీముకు భూమ్యాకాశాలలోని సృష్టితాలను చూపించాము. అతనికి దృఢ నమ్మకం కలగాలన్న ఉద్దేశంతోనే అలా చేశాము. (ఖుర్ఆన్ 6:75)

“అతనిపై రాత్రి చీకటి అలుముకున్నప్పుడు, అతను ఒక నక్షత్రాన్ని చూసి, “ఇతనే నా ప్రభువు” అన్నాడు. కాని అది అస్తమించగానే, “అస్తమించే వాటిని నేను అభిమానించను” అని చెప్పాడు. (ఖుర్ఆన్ 6:76)

“మరి అతను ప్రకాశిస్తున్న చంద్రుణ్ణి చూసి, “ఇతను నా ప్రభువు” అన్నాడు. కాని అది కూడా అస్తమించటంతో “ఒకవేళ నా ప్రభువు గనక నాకు మార్గదర్శకత్వం వహించకపోతే నేను మార్గవిహీన జనుల్లో చేరిపోతాను” అని పలికాడు. (ఖుర్ఆన్ 6:77)

“ఆ తరువాత సూర్యుణ్ణి ప్రకాశిస్తుండగా చూసి, “ఇతనే నా ప్రభువు. ఇతను అందరికన్నా పెద్దవాడు” అని పలికాడు. కాని అది కూడా అస్తమించేసరికి అతనిలా అన్నాడు: “ఓ నా జాతి వారలారా! మీరు (దైవానికి) కల్పించే భాగస్వామ్యాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు. (ఖుర్ఆన్ 6:78)

''నేను ఆకాశాలను, భూమిని సృష్టించినవాని వైపుకు ఏకాగ్రతతో నా ముఖాన్ని త్రిప్పుకుంటున్నాను. నేను షిర్క్ చేసేవారిలోని వాణ్ణి కాను.''

(ఖుర్ఆన్ 6:79)

మరియు ఎవరైతే ఉదార స్వభావంతో అనేక దేవుళ్ళను స్వీకరించి అన్ని (ప్రకృతి) శక్తులను ఆరాధిస్తారో, వారు ఒకే దేవుడిని ఆరాధించే వారి కంటే ఏ విధంగా శ్రేష్ఠులవుతారు?

ఇలాంటి తాత్విక వాదం ద్వారా ''దేవుడు ఒక్కడే కాదు, చాలా మంది దేవుళ్ళు ఉన్నారు'' అని నిరూపించవచ్చా?

సూర్యుడు, అగ్ని, గాలి మొదలైన వాటిని ఆరాధించే వ్యక్తికి అవి ఏదైనా ప్రత్యేక కాంతి, వెచ్చదనం, కోమలత్వం ఇస్తాయా? చాలా మందిచే దేవుళ్ళుగా పూజించబడే ఆవులాంటి జంతువులకు ప్రత్యేక ఆధికారాలు ఇవ్వబడినాయా? లేదు కదా!

కాబట్టి ఒకే దేవునికి సమాంతరంగా అనేక దేవుళ్ళను ఆరాధించే వారు తమ రక్షణ కొరకు బలహీనుడి వైపు పరుగిడుతారు. పవిత్ర ఖుర్ఆన్ దీనిని ఒక చక్కటి ఉదాహరణతో వివరిస్తుంది.

''అల్లాహ్‌ను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్న వారి ఉదాహరణ సాలెపురుగు లాంటిది. అది (సాలెపురుగు) కూడా తన కోసం ఓ ఇల్లు కట్టుకుంటుంది. మరి వాస్తవానికి ఇండ్లన్నింటికంటే అత్యంత బలహీనమైనది సాలె పురుగు ఇల్లే. ఈ సంగతిని వారు తెలుసుకోగలిగితే ఎంత బావుండు! (ఖుర్ఆన్ 29:41)

అందువల్ల ప్రపంచంలోని ప్రాకృతిక శక్తులను (సూర్యుడు, చంద్రుడు, అగ్ని మొదలైనవి) అనేక దేవుళ్ళుగా పూజించడం చివరికి ఒక రోజు వృధాగా ఋజువు అవుతుంది.

9. దేవుడు మనలోనే ఉన్నాడా?

మనమే దేవుడిమా?

ప్రశ్న: కొందరు వ్యక్తులు "నేనే దేవుడిని - అహం బ్రహ్మ" లేదా "దేవుడు మనలోనే ఉన్నాడు" అని నమ్ముతారు. ప్రతి ఒక్కరూ దేవుడి అంశమే (అంటే దేవుని భాగమే). ఇది సరియైనదేనా?

జవాబు: కాదు, ''మనము దేవునికి చెందినవారము. మనము దేవుని శక్తికి కట్టుబడి ఉన్నాము'' అనేది ఉత్తమమైన మరియు సరైన ప్రకటన.

కొందరు ''మనలోనే దేవుడు'' ఉన్నాడు అనే భావన, ఈ ఆలోచన ఆధారంగా రూపొందించబడింది అంటారు. జీవితం యొక్క శ్వాస దేవుని నుండి మొదటి మానవుడైన ఆదాముకు మరియు ఆ పిదప తరతరాలకు ప్రాప్తించింది.

పూర్వ కాలపు రాజులు వివిధ భౌగోళిక ప్రాంతాలలో అహంకారంతో తమను తాము దేవుడిగా ప్రకటించుకున్నారు.

ఫిర్‌ఔను - ఈజిప్టు రాజు

నమ్రూదు - మధ్య ఆసియా రాజు

ఇరాన్యాను - భారతదేశ రాజు.

ఈ జాబితా కొనసాగుతూనే ఉంది. కానీ వీరందరు చనిపోయినప్పుడు లేదా చంపబడినప్పుడు, "దేవుడు చనిపోయాడు" లేదా "దేవుడు చంపబడ్డాడు" అని ప్రజలు అనరు. చనిపోయేవాడు లేదా హత్య చేయబడినవాడు దేవుడు కాగలడా? అనే ప్రశ్న తలెత్తుతుంది.

మనము దేవునికి చెందినవారము మరియు దేవుని శక్తికి కట్టుబడి ఉన్నాము అనే ఆలోచన సముచితమైనది.

దేవుడే మనలను సృష్టించాడు; ఆయన మనలను కాపాడుతున్నాడు; దేవుడే మనలను నాశనం చేస్తాడు; తీర్పు రోజున దేవుడు మాత్రమే శిక్షిస్తాడని మరియు ప్రతిఫలమిస్తాడని విశ్వాసులు అంగీకరిస్తారు. నిజమైన ప్రకటన "దేవుడు సృష్టికర్త మరియు మనం అతని సృష్టి."

* మనము ఆయన కాదు (అంటే మనము దేవుడు కాదు, ఆయనా మనమూ ఒక్కటి కాదు)

*మనము ఆయనకు చెందినవాళ్లము.

దేవుడు మనలోనే ఉన్నాడని అనటం ఆచరణ సాధ్యం కాని వాదన, మనమే దేవుడని అనటం - దేవుని నామవాచకానికి విరుద్ధం.

ఈ క్రింది సిద్ధాంతాన్ని ఉల్లంఘించి ఏ మానవుడూ ప్రవర్తించలేడు.

- జననం, - అమాయకత్వం, - బాల్యం, - అవయవాల అభివృద్ధి,

- సడలింపు, - అవయవాల పరిమాణం, - నిక్షేపణ విధానం, - కామ సంబంధిత సంతాన పునరుత్పత్తి, - వయసు పెరగడం, - వృద్ధాప్యం మరియు - మరణం.

కావున పై సిద్ధాంతానికి లోబడిఉన్న మానవుడు తనలో దేవుడు ఇమిడియున్నాడని ఆలోచించటానికి వీలులేదు. దేవుడిలా నటించడం ఎంతమాత్రం కుదరదు.

కాబట్టి దేవుడు మనిషికి చాలా దూరంగా ఎక్కడో ఉన్నాడని భావించవచ్చా? ఇస్లాం ఒక ఉత్తమ రీతిలో సమాధానం ఇస్తుంది.

- నేను (వారికి) అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను ఎప్పుడు పిలిచినా నేను అతని పిలుపును ఆలకించి ఆమోదిస్తానని (నువ్వు వారికి చెప్పు) ... (ఖుర్ఆన్ 2:186)

...మేమతని ప్రాణనాళం కంటే కూడా అతనికి అతి చేరువలో ఉన్నాం. (ఖుర్ఆన్ 50:16)

మరియు అప్పుడు మేము అతనికి మీకంటే చాలా దగ్గరలో ఉంటాము, కాని మీరు చూడలేక పోతారు. (ఖుర్ఆన్ 56:85)

నేనే దేవుణ్ణి! లేదా దేవుడు మనలోనే ఉన్నాడు అనేదానికంటే దేవుడు మనకు దగ్గరగానే ఉన్నాడు అనేది ఎంత బాగుంది?

10. అవతారాలు దేవుడా?

ప్రశ్న: దేవుడు మానవరూపం దాల్చాడని అంటారు. ఈ అవతార భావనకు సమాధానం ఏమిటి?

జవాబు: దేవుడు భూమిపై అవతరించి మంచివారిని రక్షించాడని, బలవంతులను నాశనం చేశాడు అనటం దేవుని శక్తిని తక్కువగా అంచన వేయడమే అవుతుంది.

ఆయన మానవ రూపం దాల్చకుండానే ఆ పని చేయగలడు లేదా దేవుడు భూమిపై ఉన్న కొంతమందికి చెడ్డవారి కంటే ఎక్కువ శక్తిని ఇచ్చి వారిని నాశనం చేయగలడు. పైన చెప్పినవి చేయడానికి ఆయన భూమిపైకి రావడము ఎందుకు?

పైగా, దేవుడు భూమిపైకి రావాలంటే మనిషి రూపం దాల్చాలంటే స్త్రీ గర్భం ద్వారా పుట్టాలి, ఈ భావన దేవుడికి జనన మరణాలు లేవు అనే సూత్రానికి విరుద్ధం.

మనిషిగా వచ్చినప్పుడు దైవత్వానికి అవమానం కలిగించే బాల్యం, యుక్తవయస్సు, భోగభాగ్యాలు, సంతాన సాఫల్య కథలు అల్లుకోవాల్సి వస్తుంది. దేవుడు ఇలా చేస్తాడా? నాస్తికులు మాత్రమే కాదు, విశ్వాసులు కూడా ప్రశ్నించడం ప్రారంభిస్తారు.

హిందూ పురాణాలలో దేవుని అవతార వాదం.

*** రాముడు వాలిని, దాగి ఉండి చంపాడు.**

* ధర్మాన్ని రక్షించడానికి కృష్ణుడు అధర్మానికి పాల్పడుతాడు.

* ప్రేమను బోధించడానికి వచ్చిన యేసు, చర్చీలో కొరడా తీసుకుని కొడతారు.

ఈ చర్యలకు వేలాది కారణాలు మరియు వివరణలు ఇవ్వబడినప్పటికీ, ''దేవుడు ఇలాంటివి చేస్తాడా?'' అనే ప్రశ్న అలాగే ఉంటుంది.

దేవునికి జన్మ లేదు; మరణం లేదు; మనిషిగా అవతారం ఎత్తలేదు అనే వాస్తవాన్ని మనం అంగీకరిస్తే - దేవుడు ఇలాంటి విమర్శలకు దూరంగా ఉంటాడు. ఈ విషయాన్నే ఇస్లాం నొక్కి చెబుతుంది.

దేవుడు అవతారం ఎత్తడు. బదులుగా ఆయన తన సందేశహరులను మనుషులలో నుండి ఎన్నుకుంటాడు. మంచిని రక్షించమని, చెడును నిరోధించమని ఆజ్ఞాపిస్తాడు. ఇది ఎంత చక్కటి వాస్తవం.

కాబట్టి దేవుడు భూమిపైకి రావడానికి మానవ అవతారం ఎత్తాడన్నది వాస్తవం కాదు. అలాగే స్వచ్ఛమైన దైవభక్తికి కూడా తగినది కాదు.

11. స్త్రీ దేవతలు ఆమోదయోగ్యమా?

ప్రశ్న: పురుష దేవుళ్ళను పూజించే వారు స్త్రీ దేవతలను కూడా పూజిస్తారు, ఇది సరైనదేనా?

జవాబు: కొందరు స్త్రీ దేవతలను పురుష దేవుళ్ళ కంటే శక్తివంతులుగా చేస్తారు. మరికొందరు స్త్రీ దేవతను భార్యగానూ పురుష దేవుడికి సమానమైన శక్తిగానూ సృష్టిస్తారు మరియు కొందరు స్త్రీలను పురుష దేవుడి కుమార్తెలుగా సృష్టిస్తారు. దీని పర్యవసానాన్ని నిశితంగా గమనించాలి. అందుకొరకు చాలా కథలు మరియు ఊహాగానాలు ధృవపరచడానికి జోడించబడ్డాయి మరియు దాని ఫలితం స్వచ్ఛమైన దైవత్వం నాశనం అయ్యింది.

హిందూ ధర్మంలోని కొందరు ఆదిపరాశక్తి విశ్వం యొక్క సృష్టికర్తగా కథను రూపొందించారు.

* స్త్రీ శక్తి లేకపోతే, శివుడు పనిచేయలేడు.

* బైబిల్‌లో, మేరీ దేవుని తల్లి అని కథలు రూపొందించబడ్డాయి, ఆమె ఎలాంటి అద్భుతాలు చేయలేదు - బోధించలేదు కేవలం యేసుక్రీస్తుకు జననం ఇచ్చింది (దేవుని చిత్తం ప్రకారం).

* ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కాలంలో అరేబియాలో కూడా, శక్తివంతమైన దేవతలు అల్లాహ్ యొక్క కుమార్తెలు అనే కల్పిత కథలు కల్పించబడినాయి. వారి విగ్రహాలను కూడా మక్కాలో పెట్టారు.

ఈ దేవతలు మరియు స్త్రీలను తయారు చేసినవారిని సర్వసాధారణంగా మనం అడిగితే;

స్త్రీ పూర్తి ప్రాథమిక శక్తిగా పనిచేయగలదా? వారు తమ ఆచరణాత్మక జీవితంలో కూడా పురిపూర్ణంగా ప్రాథమిక శక్తిగా ఉండగలరా?

ఏది ఏమైనా - నేనొక అమ్మాయిని (వారి రోజువారీ వ్యవహారాల్లో అసమర్థత, బలహీనతలు) అని చాలాసార్లు ఒప్పుకోవడం మీరు చూడవచ్చు. నిజం ఏమిటంటే వారు పురుషుల ఆధిపత్యం లేదా సహాయం లేకుండా పనిచేయలేరు.

స్త్రీలను దేవతలుగా చేసినప్పుడు వారి గురించి కూడా కాల్పనిక కథలు ఉండి ఉండాలి - యుక్తవయస్సు దశలు - కామం - వివాహం - సంతానం మొదలైనవి. ఆ ఊహలు దైవత్వం యొక్క ఔన్నత్యాన్ని క్రిందికి దిగజార్చుతాయి. ఈ దేవతల గురించి పవిత్ర ఖుర్ఆన్ ఏమి చెబుతుంది?

వారు అల్లాహ్‌ను వదలి (బూటకపు) దేవుళ్లను కల్పించుకున్నారు. వారు (అంటే ఆ బూటకపు దేవుళ్లు) ఏ వస్తువునూ సృష్టించలేరు. పైగా వారు స్వయంగా సృష్టించబడినవారు. వారు తమ స్వయానికి సైతం లాభనష్టాలు చేకూర్చుకునే అధికారం కలిగిలేరు. జీవన్మరణాలు కూడా వారి అధీనంలో లేవు. (మరణానంతరం) తిరిగి లేచే శక్తి కూడా వారివద్ద లేదు.

(ఖుర్ఆన్ 25:3)

- ... అంతేకాదు, వీళ్లు ఎటువంటి జ్ఞానం లేకుండానే ఆయనకు కుమారులను, కుమార్తెలను కూడా కల్పించారు. వాస్తవానికి వీళ్లు చెప్పే ఈ మాటలకు ఆయన పవిత్రుడు, ఉన్నతుడు. (ఖుర్ఆన్ 6:100)

ఆచరణాత్మక జీవితంలో వారికి కుమార్తెలు ఉండటం ఇష్టం ఉండదు. ముఖము చిట్లిస్తారు. పవిత్ర ఖుర్ఆన్ ఈ స్త్రీలు మొట్ట మొదటి మరియు ప్రధానమైన దేవతలు - దేవుని కుమార్తెలు అనే విషయాన్ని త్రోసిపుచ్చింది.

"వారు తమ కోసం ఇష్టపడని దానిని అల్లాహ్‌కు కేటాయిస్తున్నారు....

(ఖుర్ఆన్ 16:62)

వారిని అడుగు: నీ ప్రభువుకు (కేవలం) కుమార్తెలూను, వారికేమో కుమారులా? పోనీ, మేము దైవదూతలను ఆడవారుగా సృష్టించినప్పుడు వారు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారా ఏమి? నిశ్చయంగా వీరు తమ కల్పిత మాటలు చెబుతున్నారు సుమా! అల్లాహ్‌కు సంతానముంది (అంటున్నారు). వాస్తవానికి వారు అబద్ధమాడుతున్నారు.

(ఖుర్ఆన్ 37: 149 – 152)

అందువలన, స్త్రీ ప్రధానమైన దేవత, స్త్రీ దేవుని భార్య, స్త్రీ దేవుని తల్లి (దేవమాత) లేదా దేవుడు కూతుళ్ళకు జన్మనిచ్చాడు అనే ఆలోచనలను ఇస్లాం అంగీకరించదు. దీనికి విరుద్ధంగా, ఇది హేతుబద్ధమైన వాదనల ముందు చెదిరిపోయే ఒక అభిప్రాయం మాత్రమే.

సారాంశం (మళ్లీ గుర్తుచేసుకోండి)

జ్ఞానం 1

12. దేవుడిని విశ్వసించేవారు

ప్రియమైన పాఠకులారా!

మీరు దేవుడిని నమ్ముతారా? ఒకవేళ అవును అయితే, దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించుగాక! తదుపరి ప్రశ్న - మీరు ఒకే దేవుడిని నమ్ముతున్నారా, చాలా మంది దేవుళ్ళు ఉన్నారని నమ్ముతున్నారా? - ఒకవేళ మీరు చాలా మంది దేవుళ్ళు ఉన్నారని నమ్మితే, కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి.

దేవుడు ఉన్నాడని వాదిస్తూ మీరు ఎప్పుడైనా నాస్తికుడితో (లేదా దేవుణ్ణి తిరస్కరించేవారితో) చర్చించారా? లేక అమాయకులకు, పిల్లలకు దేవుని గురించిన సత్యాన్ని చెప్పారా?

ఆ చర్చలో మీరు ఈ ప్రపంచంతో సహా విశ్వ మాధ్యమాల కదలికల గురించి ఆధారం లేకుండా తిరిగే ఖగోళ గోళాల గురించి, క్రమం తప్పకుండా సంభవించే రుతువుల గురించి, దాని వల్ల కలిగే ప్రపంచ మేలు గురించి, వాటిలోని అందమైన మరియు క్రమమైన నియమావళి గురించి, ప్రాణం పోసే నీటి చుక్క (వీర్య బిందువు) ద్వారా తల్లి గర్భంలో బిడ్డ తయారయ్యే అద్భుతం గురించి ప్రస్తావించారా?

ప్రపంచంలోని వింతలు విచిత్రాల గురించి మీరు నాస్తికుడిని ఏవిధమైన ప్రశ్నలు అడుగుతారు? దేవునిపై మీ విశ్వాసాన్ని ధృవీకరించడానికి మీరు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు?

ఈ అద్భుతాలన్నింటినీ నియంత్రించే శక్తి ఉన్నదని మీరు ఇప్పుడు గ్రహించారా? మీరు ఇలాగే అడుగుతారా? ఔనా?

కాబట్టి దేవునిపై నమ్మకం "ఒకటి" (ఒకే దేవుడు) తో ప్రారంభమవుతుంది. కానీ కొంతమంది చాలా మంది దేవుళ్ళు ఉన్నారని అనుకుంటారు; మరియు వాటిని ఆరాధిస్తారు ఇది ఒకే దేవుడు అనే మొదటి వాదనకు భిన్నంగాలేదా మరియు నిజమని భావించిన దానిని ఖండించటం లేదా? ఒకవేళ ఒక్క దేవుడితో పాటు అదనంగా ఇద్దరు దేవుళ్ళు ఉండి ఉంటే - సంఘర్షణ - కలహాలు - తగాదాలు వస్తాయి. అనేక దేవుళ్ళ కథలను పరిశీలించండి. ఇది ఎలా అంటే - ఇద్దరు దేవుళ్లు ఒకరితో ఒకరు పోట్లాడుకోవడం లాంటిది.

ఒకే దేవుడి ఉనికికి సంబంధించిన మరో నిజమైన సిద్ధాంతం ఏమిటంటే, భక్తులు ఒక్క దేవుణ్ణి మాత్రమే స్తుతిస్తారు మరియు ఆరాధిస్తారు, కాబట్టి మనం ఎవరినైతే ఆరాధించాలో అతడు మనకంటే ఉన్నతంగా మరియు స్వచ్ఛంగా ఉండాలి.

కాబట్టి మనం పూజించే దేవుడు మనలాగ మన తల్లిదండ్రుల ఇష్టానుసారం - కోరిక వల్ల పుట్టడు. దేవుడు మనకంటే స్వచ్ఛంగా మరియు ఉన్నతంగా ఉండాలి, ఎవరి కోరికతోనైనా పుట్టకూడదు మరియు పుట్టకుండా ఉండాలి. అనేక దేవుళ్ళు అనే సిద్ధాంతం దేవుని కోసం భార్య, తల్లి, తండ్రి మరియు పిల్లలను ఊహించుకొమ్మని మనల్ని ప్రేరేపిస్తుంది. ఈ బహుదైవారాధన వాదం అత్యున్నతమైన మరియు అత్యంత పవిత్రమైన దేవుణ్ణి అత్యల్ప మరియు అత్యంత హేయమైన మరియు తుచ్ఛమైన వ్యక్తి యొక్క స్థితికి దిగజారుస్తుంది.

భక్తిపరులైన మీరు అనేక విషయాల కొరకు దేవుణ్ణి స్తుతిస్తారు. మీ అవసరాల కోసం ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. మానవ అవసరాలలో ఒకటి గుణవంతురాలైన భార్య మరియు ఆమె అందించే శారీరక ఆనందం.

మనం ఆరాధించే దేవుడు ఒక మానవుడా - భార్య అవసరం కలిగి ఉన్నాడా మరియు కామాన్ని ప్రేమించేవాడా? అలా అనుకోవడం ఒక పాపం!

కావున, ఆ దేవుడు భార్య, శారీరక సుఖం అక్కరలేని, ఎలాంటి అవసరం లేకుండా, ఆ అవసరానికి మించి ఎంతో పవిత్రంగా ఉండాలి.

మానవునితో సమానంగా దేవునికి భార్య, పిల్లలు ఉన్నారని నమ్మడం దేవుడిని అవమానపరచడమే. భార్యలు మరియు పిల్లలు ఉన్న దేవుళ్ళ కథలను నిశితంగా పరిశీలించండి. ఆ వ్యాఖ్యానాలు సాధారణ మానవ కుటుంబాల తగాదాలు మరియు గొడవల మాదిరిగా ఉంటాయి. ఇది కూడా దేవుడిని అవమానించడం కాదా? కాస్త ఆలోచించండి!

కాబట్టి ఇప్పుడు మీరు ఒక నిర్ధారణకు రావాలి, మనం పూజించే దేవుడు పైన పేర్కొన్న దోషాలు లేనివాడు మరియు అదే సమయంలో సద్గుణాలు మాత్రమే కలిగి ఉండాలి.

ప్రియమైన పాఠకుడా! మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నట్లుగా దేవుని గురించి మాట్లాడే ధర్మం ప్రపంచంలో ఏదైనా ఉన్నదా?

దేవుడు ఒక్కడే!

దేవుడు ఎవ్వరికీ పుట్టలేదు. ఎవ్వరికీ జన్మనివ్వలేదు.

దేవుడు అవసరాలు లేనివాడు.

దేవునికి భార్య, కుమారులు లేదా కుమార్తెలు లేరు.

అతడు చాలా చాలా స్వచ్ఛమైనవాడు పరిశుద్ధుడు.

ప్రపంచం మొత్తం మీద, పై విలువలను గుణాలను చెప్పే ఏకైక ధర్మం.

అదియే ఇస్లాం!

ఇస్లాం యొక్క దేవుడు - స్వచ్ఛమైన దేవుడు "అల్లాహ్"!

అల్లాహ్ అరబ్ దేశాలకు మరియు ముస్లింలకు మాత్రమే చెందిన ప్రత్యేక దేవుడు కాదు. అరబిలో "అల్లాహ్" అంటే పూర్తి విశ్వానికి దేవుడు, "నేను మీ దేవుడిని నన్నే ఆరాధించండి". అని ఆయన పవిత్ర ఖుర్ఆన్‌లో చెప్పాడు.

కాబట్టి అల్లాహ్ యే మీ దేవుడు.

ప్రియమైన పాఠకుడా!! నిజమేమిటో తెలియడానికి ఇంత సమయం పట్టింది, ఇప్పుడు ఏం చేయాలి? సంకోచించకండి. సత్యాన్ని సత్యంగా అంగీకరించడానికి కాలపరిమితి లేదు.

ప్రియమైన పాఠకుడా! పిట్ట పిల్లగా ఉన్న మీరు ఈ రోజు వరకు పిట్ట గూడులో పెరిగారు. ‘‘నేడు కేవలం ఒక్కడే దేవుడు’’ అనే జ్ఞానం యొక్క రెక్క చిగురించింది. నీ రెక్కలు చాచి నీకు చెందిన జ్ఞానమనే ఆకాశంలో ఎగరండి విహరించండి.

మేము ఒక్క దేవుడైన అల్లాహ్ పేరు మీద వాగ్దానం చేస్తున్నాము.

నేను ఏకైక దేవుడిని ఆరాధిస్తాను "ఈ ఇస్లామీయ జ్ఞానాన్ని పొందిన ఈ రోజు నుండి, అల్లాహ్ దయతో జీవితం ఒక ప్రత్యేక పరిణామం చెందుతుంది.

జ్ఞానం 2

13. మీ దేవుడు ఎలాంటివాడు?

దేవునిపై విశ్వాసం ఉన్న ప్రియమైన పాఠకుడా!

చాలా మంది ప్రజలు దేవుణ్ణి అంగీకరిస్తారు కానీ ఆ దేవుడు తమవాడై మాత్రమే ఉండాలని కోరుకుంటారు.

మరికొందరు తమ దేవుడు ప్రత్యేక దేశానికి, నిర్దిష్ట జాతికి మాత్రమే చెందినవాడని అనుకుంటారు. ప్రియమైన పాఠకుడా! మీరు దీనితో ఏకీభవిస్తారా?

దేవుడు అలాంటి సంకుచిత భేదభావాలకు అతీతుడు కాబట్టి మీరు అంగీకరించరు.

దేవుడు తన సృష్టిని, మానవ జాతిని, దేశం, జాతి మరియు కులాల ఆధారంగా వేరు చేయడు. అతను ఉదాసీనత లేదా ద్వేషం చూపించడు.

దేవుని ప్రేమ అందరికీ చెందినది. అయితే ఆయన ప్రత్యేక ప్రేమ, దేవుడిని గ్రహించి, ఆయనపై విశ్వాసం ఉన్నవారికే చెందుతుంది.

కాబట్టి విశ్వాసమే నిజమైన దేవుని కొలమానం. ఈ విశ్వాసం పూర్తిగా మాది అని ఏ దేశం, ఏ జాతి, ఏ కులం అయినా దావా చేయలేవు.

ధనవంతులకు ఇళ్లు, పశువులు మరియు సంపద మొదలైనవి ఉండవచ్చు.. అలాంటివి ఆధీనంలో ఉండటం వలన దేవునిపై విశ్వాసం వారి ఆస్తి అని చెప్పలేము. కానీ ఆస్తులు లేకుండా దేవునిపై నిజమైన విశ్వాసం ఉన్న పేదవాడు ''విశ్వాసంలో మొదటివాడు''...

కొన్ని ధర్మాలలో "మేము దేవుడిచే ఎన్నుకోబడిన ప్రజలము మరియు మేము నివసించే భూమి పవిత్ర భూమి అని చెప్పుకుంటారు.

కొన్ని మతాలలో, ఎక్కువ విరాళాలు ఇవ్వటం వల్ల ఆరాధనలో ధనవంతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ప్రియమైన పాఠకుడా!

దేవుడిని దేశం, జాతి మరియు కులం అనే సంకుచిత సమూహానికి పరిమితం చేయడం తప్పని మీరు భావిస్తున్నారా?

మీరు ధనవంతులుగా ఉన్నందుకు దేవుని ముందు పొందాలని అనుకోవడం లేదా?

ప్రత్యేక దేశానికి, ప్రత్యేక జాతికి, ప్రత్యేక కులానికి పరిమితం కాకుండా ప్రపంచం మొత్తానికి ఏదైనా ఒక ధర్మం ఉన్నదా?

* దేవుడు అన్ని దేశాలకు చెందినవాడు.

* అన్ని జాతులు మరియు భాషలకు చెందినవాడు.

* కుల వివక్ష చూపకూడదు. ప్రపంచంలోని ప్రజలందరు పరస్పరం సోదరులు ఒకే తల్లి మరియు ఒకే తండ్రికి పుట్టినవారు!

* డబ్బు లేదా సామాజిక స్థితిని గొప్పగా భావించరాదు. విశ్వాసమే ఏకైక ప్రమాణము. కేవలం ఇస్లాం ధర్మం మాత్రమే దీనిని ప్రకటించింది!

ఒకవేళ మీరు ఇస్లాం యొక్క ఈ శుభవార్తలను ఇష్టపడితే, ఇస్లాం యొక్క పవిత్ర గ్రంథం అయిన ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) సూక్తులను చదవండి.

* ప్రపంచ ప్రజలు, ఆదమ్ అనే పేరుగల మొదటి మానవుని సంతానం!

అందుకనే ఇస్లాం ప్రపంచ ప్రజలను పిలిచి శుభవార్త చెబుతుంది.

మస్జిదులలో లేదా మక్కా పవిత్ర స్థలం కాబా వద్ద ధనవంతులకు ప్రత్యేకమైన ముందు వరుసలు ఏవీ లేదు.

ఇస్లాంలో ఇంత స్పష్టత మీకు నచ్చితే, రండి మరింత తెలుసుకోండి.

మంచి జ్ఞానం - మంచి విషయాల గురించి తెలుసుకోవడానికి వెనుకాడకండి. జ్ఞానాన్ని తెలుసుకోవటానికి అయిష్టత చూపటం అనేది అజ్ఞానానికి దారి తీస్తుంది.

ప్రియమైన పాఠకుడా!

నీవు తేనెటీగ లాంటి వాడవు! తేనె వైపు ఎగరడమే నీ కర్తవ్యం. ఇస్లాం అనేది జ్ఞానంతో నిండిన ఒక పుష్పం. ఎగిరి రండి! వచ్చి జ్ఞానము వివేకము నేర్చుకోండి!

జ్ఞానం 3

14. దేవునికి సమర్పణలు (నైవేద్యము, బలి, కానుకలు) అవసరమా?

దేవునిపై విశ్వాసం ఉన్న ప్రియమైన ఓ పాఠకుడా!

మీరు దేవుణ్ణి నమ్మినందుకు దేవుడు తప్పకుండా మీపై శుభాన్ని కురిపిస్తాడు. అయితే మన విశ్వాసం ఎలా ఉందో పరిశీలిద్దాం.

దేవుని సన్నిధానానికి కొన్ని పండ్లు, పువ్వులు, ఆహార పదార్థాలు మరియు బంగారు నాణాలు సమర్పించడం, అది మనపై దేవుని అనుగ్రహానికి కృతజ్ఞతగా ఉంటుందని మీరు భావిస్తున్నారా?

మనిషి తన తల్లి ఉపకారాలకు బదులు తన చేతులతో తిరిగి ఇవ్వలేనప్పుడు, అతను తన దేవుని అనుగ్రహాల బదులు తన చేతులతో ఎలా తీర్చగలడు?

*తల్లికి బిడ్డ చిరునవ్వే చాలు!

* పిల్లవాడు ఆమెను అమ్మ, అమ్మ అని పిలిస్తే ఆమెకు తృప్తి. దేవుడు తన భక్తుని నుండి ఎలాంటి సమర్పణ కోరడు. దేవుని ఆలోచనలలో భక్తుని ప్రమేయం - దేవుని పట్ల ఎల్లప్పుడూ స్తుతి మరియు కృతజ్ఞతా భావము కలిగి ఉండాలనే దేవుడు కోరుకుంటాడు.

* ఒకవేళ మానవుల మనసులలో ఇలాంటి ఆలోచన వస్తే, దేవుడు ఎలాంటి అవసరాలు లేనివాడు అనే వాస్తవాన్ని వారు అర్థం చేసుకోవాలి. "నాకు సమర్పణలు చెల్లించండి" అని చెప్పని అడగని ఆ దేవుని గొప్పతనాన్ని కూడా అర్థం చేసుకోవాలి.

దేవుడు కోరనివాడు అని చెప్పే విశ్వాసం లేదా ధర్మం ప్రపంచంలో ఏదైనా ఉన్నదా : ఆయన తన కోసం మీ నుండి ఎలాంటి సమర్పణ స్వీకరించడానికి ఇష్టపడడు? మరియు అదియే ఇస్లాం.

రోజూ మస్జిదులకు వెళ్తున్న ముస్లింలను చూడండి. వారు కానుకగా దేనినీ తీసుకుని వెళ్ళరు.

వారు శరీరాన్ని శుభ్రపరుచుకుంటారు దానిని "వుదూ" అంటారు. పరిశుద్ధుడైన దేవుని ముందు మనం పరిశుభ్రమైన స్థితిలో నిలబడి ప్రార్థించాలనేది దాని సిద్ధాంతం.

ప్రార్థించే సమయంలో, మనస్సు మరియు శరీరం పరిశుభ్రంగా ఉండాలి మరియు ప్రార్థించే సమయంలో దేవునికి ఎలాంటి కానుకలు, సమర్పణలు సమర్పించనవసరము లేదు.

ప్రియమైన పాఠకుడా! ఒక ప్రశ్న మీ మనసులో తలెత్తవచ్చు. ప్రభువు కానుక ఇష్టపడనప్పుడు, దేవుని దయతో ఒకరి సంపద పెరిగితే - స్వతహాగా మనం మాత్రమే దానిని అనుభవించి, ఆనందించడానికి ఇస్లాం అనుమితిస్తుందా? లేదు, "దేవుని దయతో మీరు పొందిన సంపదను మీ చుట్టూ ఉన్న పేదలకు కూడా ఇవ్వండి." అని ఇస్లాం చెబుతుంది.

ఇస్లాం బోధిస్తుంది, " (దానం) ఇవ్వడం ద్వారా మీరు పరిశుద్ధులవుతారు." ఇలా ఇవ్వడాన్ని జకాత్ అంటారు. జకాత్ అనే పదానికి అర్థం పరిశుద్ధత!

* అది మన కోరిక మేరకు ఇవ్వడానికి వీలు లేదు.

* పేదలు, నిరుపేదల కొరకు మరియు మంచి మార్గం కొరకు ఖర్చు చేయాలని ఇస్లాం నిర్దేశిస్తుంది.

ప్రియమైన పాఠకుడా!

ఈ సందేశాలలో మీరు గమనించవలసిన ప్రధాన విషయం ఏమిటంటే, ఇస్లాం యొక్క దేవుడు ఎలాంటి అవసరం లేనివాడు; ఆయన శ్రేయోభిలాషి; తన కొరకు కానుకలు, సమర్పణలు ఇష్టపడనివాడు. కానీ, అదే సమయంలో, తన భక్తులు తాను అనుగ్రహించిన సంపదను ఇతరులకు ఇవ్వాలని ఆదేశిస్తాడు.

ప్రియమైన పాఠకుడా! మీరు ఈ రోజు వరకు అలాంటి దేవుడి కోసం వెతుకుతున్నారు! ఔనా

* ఇదిగో - మీ దేవుడు.

* ఇదిగో - మీ ధర్మం.

"దేవుడు ముస్లింలకు మాత్రమే చెందినవాడు మరియు ధర్మం కేవలం వారికి మాత్రమే చెందినది" అని ఎప్పుడూ అనుకోకండి.

ప్రియమైన పాఠకుడా, అల్లాహ్ మీకు, మీ కుటుంబానికి మరియు ప్రపంచ ప్రజలందరికీ దేవుడు! ఆయన ధర్మం ఇస్లాం!

మేము మీ సమాచారాన్ని మీకు తెలియజేశాము. ప్రియమైన పాఠకుడా, దాని గురించి ఆలోచించడం మీ ఇష్టం!

జ్ఞానం 4

15. మీరు పాత ధర్మాన్ని వీడాలనుకుంటున్నారా?

ఓ భక్తిపరులారా!

మీకు ఒక సందేహం రావచ్చు. "ఒకే దేవుడు" అనే సిద్ధాంతాన్ని అంగీకరిస్తే నేను నా పాత ధర్మాన్ని వదులుకోవాలా? అన్నదే సందేహం!

మీరు పరిశీలిస్తే మీ పాత ధర్మం కూడా ఒకే దేవుడు అనే సిద్ధాంతాన్ని కలిగి ఉన్నది.

హిందూ ధర్మం పరబ్రహ్మం అనే ఒకే దేవుడిపై ఆధారపడి ఉన్నది. తమిళ సిద్ధులలో వృద్ధుడైన తిరుమూలర్ "మన వంశం ఒక్కటే, మన దేవుడు ఒక్కడే" అని చెప్పారు కాబట్టి పాత ధైవిక సూత్రం దేవుడు ఒక్కడే అనే దానికి విరుద్ధం కాదు..

భారతియార్ తన కవిత్వములో "వెయ్యి దేవుళ్ళను వెతుక్కుంటూ తిరిగే అజ్ఞాని" అని శపించారు. ఇస్లాం అంత కఠినత్వాన్ని ప్రదర్శించదు. మరోవైపు, ‘‘దేవుడు ఒక్కడే’’ అని చెబుతుంది.

చాలా మంది హిందూ మత ఋషులు, జ్ఞానోదయం పొందిన తరువాత, అడవి, పర్వతం మరియు సారవంతమైన అరణ్యాలలో ధ్యానం చేశారు మరియు అనేక దేవుళ్ళను ఆరాధించలేదు ఒక్క దేవుడిని మాత్రమే ఆరాధించారు.

అనేక దేవుళ్ళను - విగ్రహాలు, చిత్రపటాలను మొదలైన వాటిని పూజించడాన్ని రామలింగ ఆదిగళ్ ‘‘మంథ (మొద్దుబారిన) జ్ఞానం’’ అన్నారు. ‘‘ఉన్నత జ్ఞానము’’ అంటే నిరాకార ప్రభువును ఆరాధించడం.

వైష్ణవత్వం కూడా అనేక దేవుళ్ళను ఖండిస్తుంది, ఈ ప్రకటనలో చూడవచ్చు "వైష్ణవ భక్తులు ఎప్పుడూ మర్చిపోయి కూడా చిత్రపటాలను పూజించరు".

బైబిల్‌లో, పాత నిబంధనలో కూడా ఒకే దేవుడిని సూచించే పదాలు ఉన్నాయి, క్రైస్తవ చర్చి ప్రార్థనలో ''మేము యేసుక్రీస్తు ద్వారా దేవుణ్ణి వేడుకుంటున్నాము'' అనే వచనం వస్తుంది.

అందువల్ల అన్ని ధర్మాలలో "ఒకే దేవుడు అనే సూత్రం" ఒక లోతైన ప్రవాహం అని గమనించవచ్చు.

బహుదైవారాధనను విడిచిపెట్టడం - ఏకేశ్వరోపాసన మీ ధర్మానికి వ్యతిరేకం కాదు.

మధ్యలో మిళితమై ఉన్న ''మొద్దుబారిన జ్ఞానాన్ని'' వదిలేసి లోతైన నీటి ప్రవాహాన్ని స్వీకరించటంలో తప్పేముంది?

ధర్మం అంటే కేవలం వేషధారణ, నినాదాలు మాత్రమే కాదు. నమ్మకమే పునాది. ఆ విశ్వాసం యొక్క స్వచ్ఛతయే దైవిక సూత్రం.

తిరువల్లువర్ అనేవారు.

పాత్రుకా పత్రత్రాన్ పత్రినై అప్పత్రైప్

పాత్రుకా పాత్రు వితర్క్ - (లిప్యంతరీకరణం- Transliteration)

దేనినీ అంటిపెట్టుకుని లేనివాడిని పట్టుకోండి; మరియు అలా పట్టుకున్న వాడిని అంటిపెట్టుకుని ఉండండి.

''కోరికలు లేని దేవుణ్ణి కోరుకోండి; ఆయనను కోరుకోవడం అంటే మన కోరికలను విడిచి పెట్టటమే''

అనేక దేవుళ్ళ స్వరూపాలు కథలలో మాత్రమే కనిపిస్తాయి. ఇస్లాంలో "శాశ్వతమైన ఆశ్రయం" అనేది "ఒకే దేవుడు"గా సూచించబడింది, ఆయన పోలిక లేని మరియు ఎలాంటి అవసరాలు లేని ఏకైక దేవుడు.

"ఒకే దేవుడు" అనే ఈ సిద్ధాంతాన్ని అరేబియాలో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా మాత్రమే స్థాపించబడి ప్రచారం చేయబడిందని పవిత్ర ఖుర్ఆన్ చెప్పలేదు.

ప్రపంచంలోని ప్రతి సమాజానికి "ఒకే దేవుడు" అనే సిద్ధాంతాలను తెలియజేయడానికి ఒక సందేశహరుడు పంపబడ్డాడని పవిత్ర ఖుర్ఆన్ తెలియజేస్తున్నది. అప్పుడు చాలా మంది సందేశహరులు భారతదేశంలోకి వచ్చి దివ్య సూత్రాన్ని కూడా వ్యాప్తి చేసి ఉండవచ్చు.

చివరికి ఒకే దేవుడు అనే దివ్య సూత్రం క్షీణించి-నిర్జీవిగా కనిపించినప్పుడు బహుదైవారాధన వచ్చి ఉండవచ్చు. అరేబియాలో "ఒకే దేవుడు" అనే సిద్ధాంతం కనుమరుగై, బహుదైవారాధన చేయబడినప్పుడు మాత్రమే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వచ్చారు.

అరేబియాలో "ఒకే దేవుడిని" ఆరాధించడానికి నిర్మించిన కాబాగృహం లోపల మరియు వెలుపల 360 విగ్రహాలు పెట్టబడ్డాయి.

ఆ సమయంలో "జ్ఞానం క్షీణించినప్పుడు" ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం "ఒకే దేవుడి" ఆరాధనను స్థాపించడానికి ప్రయత్నించారు. క్రమంగా అరబ్బులు మధ్యంతర విశ్వాసాలను విడిచిపెట్టి, మొదటి - పూర్వపు - (మొట్టమొదటి) ఏకేశ్వరోపాసనను స్వీకరించారు.

అదేవిధంగా, మీరు మధ్యస్థ బహుదైవారాధనను విడిచిపెట్టి, మొట్టమొదటి (ప్రథమ) విశ్వాసమైన ఏకేశ్వరోపాసనను స్వీకరించబోతున్నారు.

* అనాథకు పూర్వీకుల ఆశీర్వాదం లభించినట్లు...

* ఇది ఎలా అంటే, ఒక వ్యక్తి మురికి నీటి స్థానంలో స్వచ్ఛమైన నీటిని భర్తీ చేసినట్లు...

* ఇది దువ్వుకోని ఒక వ్యక్తికి కేశాలంకరణ చేసినట్లు.

ఇప్పటికే గందరగోళంలో ఉన్న మీ విశ్వాసానికి ఒక స్పష్టత - ఒక దృఢత్వం — తీసుకురావడానికి ఇది ఒక దివ్య సూత్రం.

గడిచిన తరాల పద్ధతులను విడిచిపెట్టడానికి మనం ఇష్టపడకపోవచ్చు.

పూర్వీకుల వేషధారణ, సాంప్రదాయం, మర్యాదలను మనము ఇప్పుడు అలాగే ఉంచుతున్నామా? లేదు. నిజం మరియు సౌకర్యవంతమైన దానిని అంగీకరించడానికి మరియు మిగిలిన వాటిని విడిచిపెట్టడానికి మనం విముఖంగా ఎందుకు ఉన్నాము?

ఈ అయిష్టతా, గందరగోళానికి గల కారణం పూర్వీకుల సాంప్రదాయాలు. మునుపటి తరం మరియు మునుపటి తరం యొక్క సూత్రాన్ని "దివ్య సూత్రం" గా గ్రహించబడినప్పుడు అయిష్టత తొలగిపోతుంది.

తదుపరి సంకోచం ఏమిటంటే నేను "ఒకే దేవుడు" అని అంగీకరిస్తే నేను ముస్లింల వలె దుస్తులు, వేషధారణ మరియు ఆహారం ఇలా ప్రతీది మార్చుకోవాలా?

అవన్నీ తదుపరి విషయాలు! మొదటి అవసరమైన విషయం "దేవునిపై నమ్మకం". అంతర్గతంగా, హృదయంలో "ఒకే దేవుడు" అనే దృఢమైన సిద్ధాంతం కలిగి ఉండటం.

కాబట్టి కోల్పోయేది ఏమీ లేదు. ఒకే దేవుడు అనే సిద్ధాంతాన్ని అంగీకరించడం అంటే అంధకారంగా ఉన్న ప్రతిదానిని (చీకటిని) కోల్పోవడం.

చీకటిని కోల్పోయినందుకు మనము దుఖ్ఖించుదామా?

"ఒకే దేవుడు" అంటే, ఒక దివ్య సూత్రం - తేలికైనది; జ్ఞానం యొక్క గాలి, నిచ్చెన, ఆరోహణ, పూర్తి ప్రపంచానికి మరియు అన్ని భాషలకు సరైన మార్గం! ఆలోచించండి! ఆచరించడానికి సిద్ధంగా ఉండండి!

ముస్లింగా మారడం మరియు ఒక ముస్లింగా జీవించడం ఎలా?

మనము తెలుసుకోవలసినది ఏమిటి?

ఈ క్రింది ధృవీకరణను పలకడం ద్వారా ఎవరైనా ముస్లిం కావచ్చు.

''అష్'హదు అ(న్)ల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు''

"నేను సాక్ష్యమిస్తున్నాను అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరొకరు లేరని మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క భక్తుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను."

మీ జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి, సత్యానికి లొంగిపోయి మీ సృష్టికర్తను అంగీకరించడానికి ఇది సరైన సమయం కాదా?

షహాదా (సాక్ష్యం) (విశ్వాసం - ప్రతిజ్ఞ)

ఇస్లాం యొక్క మొదటి మూలస్తంభం. ఒకరు విశ్వసించడం మరియు 'కలిమా' అని పిలువబడే 'షహాదా-(సాక్ష్యం)' ద్వారా వారి నమ్మకాన్ని వ్యక్తపరచడం.

''అష్'హదు అ(న్)ల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు''

అర్థం: అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరొకరు లేరని నేను సాక్ష్యమిస్తున్నాను మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క భక్తుడు మరియు అతని సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను.

ధృవీకరణ : అష్'హదు అ(న్)ల్లా ఇలాహ ఇల్లల్లాహు

ప్రతిజ్ఞ యొక్క మొదటి భాగం మానవ సమాజానికి దేవుడు ప్రసాదించిన అతి ముఖ్యమైన సత్యాన్ని కలిగి ఉన్నది, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడైన దేవుడు లేడు, దీనిని దేవుడు అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొన్నాడు;

నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా, ''నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి'' అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము. (ఖుర్ఆన్ 21:25)

ఈ షహాదా (కలిమా) పలించడం ద్వారా ఒక ముస్లిం, సృష్టిరాశులన్నింటి సృష్టికర్త అల్లాహ్ అని మరియు ఈ విశ్వంలోని ప్రతి వ్యక్తి మరియు ప్రతి వస్తువుపై ఆయనే సర్వోన్నత అధికారం కలిగి ఉన్నాడు అని అంగీకరిస్తాడు. ఈ విధంగా, అల్లాహ్ తప్ప మరెవ్వరూ ఆరాధనకు అర్హులు లేరని అనడం ద్వారా మరియు అతనిపై ఆధారపడటం, అతనిపై నమ్మకం ఉంచడం మరియు తన విశ్వాసాన్ని, నిబద్ధతను మరియు విధేయతలను ఆయనకు అంకితం చేయడం ద్వారా ఒక ముస్లిం తన హృదయాన్ని మరియు ఆత్మను దేవునికి దగ్గరగా చేరవేస్తాడు.

అల్లాహ్ దేవుడిని తప్ప మరేదానినైనా (దైవదూతలు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహా ప్రవక్తలందరు, మతపరమైన సాధువులు, విగ్రహాలు, సూర్యుడు, చంద్రుడు, చెట్టు మొదలైనవాటిని) ఆరాధించడం ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతాలకు విరుద్ధం, ఇది క్షమించరాని పాపం. ఎవరైనా తను చనిపోక ముందే దాని నుండి పశ్చాత్తాప పడితే తప్ప. అన్ని రకాల ఆరాధనలు ఒకే ప్రభువైన అల్లాహ్ కొరకే ప్రత్యేకించాలి.

"దేవుడు ఒక్కడే అనే విషయాన్ని తిరస్కరించడం" అనేది, చెక్క మరియు రాయితో తయారు చేసిన మానవ నిర్మిత దేవుళ్ళు మరియు దేవతలను విశ్వసించడమే కాకుండా (ఇస్లామీయ సిద్ధాంతాలు కాని) మూఢనమ్మకాలు, మరియు మత నాయకులను పూజించడం, ప్రేమించడం, వారికి విధేయత చూపడం మరియు వారు ప్రత్యేక అధికారం, పవిత్రత కలిగి ఉన్నారని భావించడం కూడానూ.

మరియు జ్యోతిష్య శాస్త్రం, చేయి రేఖలను చూసి చెప్పడం, భవిష్య వాణి చెప్పడం, అగోచర విషయాలను తెలుసుకోవడం, మత పండితుల సమాధులను వారి స్మారక చిహ్నాలను సందర్శించడం మరియు వారిని వేడుకోవటాన్ని ఇస్లాం తిరస్కరిస్తుంది. ఇది (ఇస్లాం) అల్లాహ్‌ను నేరుగా ప్రార్థించమని మాత్రమే నొక్కి చెబుతుంది.

ప్రార్థన, ఉపవాసం, వేడుకోవడం, శరణు కోరడం, జంతుబలి వంటి అన్ని రకాల ఆరాధనలు కేవలం (అల్లాహ్) దేవుని కోసమే చేయాలి.

దేవుణ్ణి సంతోషపెట్టే కార్యక్రమాలలో పాల్గొనడం, మాట్లాడడం మరియు ఆయన ఆజ్ఞాపించిన వాటిని ప్రత్యక్షంగా లేదా సమిష్టిగా ప్రోత్సహించే పనులు చేయడం ఆరాధనయే. అందువలన ఆరాధన అంటే ఇస్లాం యొక్క ఐదు విధులను నెరవేర్చడానికే పరిమితం కాదు. ఇది జీవితంలోని ప్రతి అంశానికి చెందినది.

తన కుటుంబాన్ని పోషించడం, మరొకరిని ఓదార్చడానికి కొన్ని మంచి మాటలు చెప్పడం వంటివి దేవుడిని సంతోషపెట్టడానికి ఎవరైనా చేస్తే, అది కూడా ఒక రకమైన ఆరాధననే. అంటే ఆరాధనలన్ని దేవుడికి మాత్రమే సక్రమంగా చేయాలి.

ధృవీకరణ : వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు

ప్రతిజ్ఞ రెండవ భాగం యొక్క అర్థం ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) దేవుని సందేశహరుడు మరియు అతని భక్తుడు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆజ్ఞలను ఒప్పుకోవాలని మరియు వాటిని పాటించాలని ఇది సూచిస్తుంది. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్పిన వాటిని, ఆయన బోధనలను మరియు ఆయన ఆచరణలను మనము విశ్వసించాలి. చేయరాదని నిషేధించిన వాటికి దూరంగా ఉండాలి మరియు అతను బోధించినట్లుగా మాత్రమే అల్లాహ్ దేవుడిని ఆరాధించాలి. ఆయన బోధనలు దైవం ద్వారా దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కు అందించబడిన (వహీ) దివ్యవాణులు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మానవాళి అనుసరించడానికి ఒక ఆదర్శంగా జీవించారు. కాబట్టి అతని జీవితం మరియు ఆచరణలను అనుసరించడానికి ప్రయత్నించండి. అల్లాహ్ దేవుడు ఇలా అంటున్నాడు;

ఇంకా, నీవు నైతికంగా అత్యున్నత స్థానంలో ఉన్నావు. (ఖుర్ఆన్ 68:4)

మరియు అల్లాహ్ (దేవుడు) ఇలా అంటున్నాడు;

నిశ్చయంగా దైవప్రవక్తలో మీ కొరకు అత్యుత్తమ ఆదర్శం ఉంది- అల్లాహ్ పట్ల, అంతిమ దినం పట్ల ఆశ కలిగి ఉండి, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే ప్రతి ఒక్కరి కొరకు. (ఖుర్ఆన్ 33:21)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన మాటలు, పనులు మరియు ఆచరణలలో జీవితంలోని అన్ని అంశాలలో ఖుర్ఆన్ బోధనల ప్రకారం

జీవించడానికి పంపబడ్డారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) భార్య ఆయేషా (రజియల్లాహు అన్'హా)ను ప్రవక్త యొక్క గుణలక్షణాల గురించి అడిగినప్పుడు, "ఖుర్ఆన్ అతని గుణలక్షణం" అని చెప్పారు.

షహాదా (కలిమా) యొక్క రెండవ భాగం ఏమిటంటే, మనం మన జీవితంలోని అన్ని అంశాలలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ను అనుసరించాలి. అల్లాహ్ దేవుడు ఇలా అంటున్నాడు:

(ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : ''మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (తత్ఫలితంగా) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు....." (ఖుర్ఆన్ 3:31)

''... దైవప్రవక్త మీకు ఇచ్చిన దానిని (సంతోషంగా) పుచ్చుకోండి. ఆయన ఏ విషయం నుండైన మిమ్మల్ని వారిస్తే, దాన్ని వదిలిపెట్టండి..''

(ఖుర్ఆన్ 59:7)

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క చివరి సందేశహరుడు. అంటే అంతిమ దైవ సందేశహరుడు అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తర్వాత ఇతర సందేశహరులు ఎవ్వరు ఉండరని కూడా దీని అర్థం.

''(ప్రజలారా!) ముహమ్మద్ (సఅసం) మీ మగవారిలో ఎవరికీ తండ్రికాడు. అయితే ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు. ప్రవక్తల పరంపరను పరిసమాప్తం చేసే (చివరి) వాడు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు.''

(ఖుర్ఆన్ 33:40)

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ప్రవక్త పదవిపై విశ్వాసం అంటే అతను తీసుకువచ్చిన మార్గదర్శకత్వం మరియు సున్నత్ (అతని

ఆచరణలు, సూక్తులు) పై విశ్వాసాన్ని కలిగి ఉంటుంది. ఇది అతని ఆదేశాలను నమ్మకంగా పాటించాలని కూడా నొక్కి చెబుతుంది. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక మానవుడు మాత్రమే.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వచ్ఛమైన నిలకడగా ఉండే స్వభావం, అసాధారణమైన నిజాయితీ, అల్లాహ్ పై అచంచల విశ్వాసం మరియు ఇస్లాంలో స్థిరత్వం కలిగి ఉన్నప్పటికీ, అతను దేవుని ప్రవక్త మాత్రమే. కాబట్టి ముస్లింలు ప్రవక్తను ఆరాధించరు.

నేను ముస్లిం ఎలా అవ్వాలి?

ముస్లిం అనే పదానికి అర్థం "దేవుని చిత్తానికి లోబడి ఉండేవాడు". ముస్లింగా మారడం (జాతి, జాతీయత, వంశ నేపథ్యంతో సంబంధం లేకుండా) చాలా సులభం. ఇది ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా సరళమైన పద్ధతి. ఏ వ్యక్తి అయినా ఒంటరిగా లేదా ఇతరుల సమక్షంలో ఇస్లాంను స్వీకరించవచ్చు.

ఒక వ్యక్తి ముస్లింగా మారాలని కోరుకుంటే, ఇస్లాం మాత్రమే నిజమైన ధర్మం అనే దృఢ నిశ్చయం మరియు ప్రగాఢమైన విశ్వాసం కలిగి ఉంటే, అతడు విశ్వాసం యొక్క ప్రతిజ్ఞ అయిన "కలిమా" పలించడం ద్వారా ఎటువంటి ఆలస్యం చేయకుండా ఇస్లాంలో చేరవచ్చు. ఇస్లాం యొక్క ఐదు మూలస్తంభాలలో కలిమా మొదటిది. నిజమైన విశ్వాసం మరియు భక్తితో కలిమాను పలించడం ద్వారా ఒకవ్యక్తి ఇస్లాంలోకి ప్రవేశిస్తాడు.

అరబీలో కలిమా (విశ్వాసం యొక్క ప్రతిజ్ఞ) చదవడానికి ప్రయత్నించండి.

''అష్'హదు అ(న్)ల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు''

ఈ సంఘటనకు సాక్ష్యం అవసరం లేదు. ఇందుకోసం పెద్దగా వేడుక నిర్వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇది మీ వ్యక్తిగత వాగ్దానం. వీలైతే సాక్షులుగా ఉండే ముస్లిముల సమక్షంలో మీరు కలిమా పఠించడం ద్వారా ఇస్లాంలో చేరడం మంచిది. అయితే దీని వల్ల లేదా మరే ఇతర కారణాల వల్ల అయినా ఇస్లాంలో చేరడంలో ఆలస్యం చేయకండి. మీరు ముస్లిం అయిన తర్వాత తప్పనిసరిగా స్నానం చేసి రెండు రకాతులు నమాజు చేయాలి.

ఇస్లాంలో చేరాలనే ఉద్దేశ్యంతో స్నానం చేయడం ద్వారా శరీరాన్ని పూర్తిగా శుభ్రపరచడాన్ని "ఘుస్ల్" అంటారు. ఇది గత తప్పిదాలను మరియు పాపాలను చెరిపివేసి, అప్పటి వరకు జరిగిన కర్మలకు అల్లాహ్ నుండి క్షమాపణ కోరే ప్రతీకాత్మక చర్య.

గతంలో చేసిన పాపముల క్షమాపణ

— నిజానికి అల్లాహ్ తప్ప పాపాలను క్షమించే వాడెవడున్నాడు? —... (ఖుర్ఆన్ 3:135)

మీరు పూర్తిగా దేవుని చిత్తం కోసం ఇస్లాంలో చేరినారు. మీ గత పాపాలు క్షమించబడ్డాయి మరియు మీరు భక్తి, ధర్మంతో కూడిన కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. ఇస్లాంలో చేరాలనుకునే వ్యక్తితో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) 'నీ గత పాపాలు క్షమించబడతాయి' అన్నారు.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక సహచరుడితో ఇలా అన్నారు: "నీవు ఇస్లాంలో చేరడం వల్ల నీ పూర్వ పాపాలన్నీ తొలగిపోతాయని నీకు తెలియదా? (ముస్లిం హదీసు గ్రంథం)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "ఒక వ్యక్తి ఇస్లాంను హృదయపూర్వకంగా అంగీకరిస్తే, అల్లాహ్ అతని పూర్వ పాపాలన్నింటినీ క్షమిస్తాడు. ఆ తర్వాత ఆచరణల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ప్రతి మంచి పనికి 10 నుండి 700 రెట్లు ప్రతిఫలం ఇవ్వబడుతుంది. అల్లాహ్ క్షమించకపోతే మాత్రమే చెడు ఆచరణలు నమోదు చేయబడతాయి.

(బుఖారీ హదీసు గ్రంథం)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు:

ఇస్లాం మార్గం సులభమైనది. దీనిని భారం చేయకండి మరియు విషయాలను కలినం చేయకండి. అల్లాహ్‌ను సంతోషపెట్టే పరిపూర్ణతకు చేరువ కావడానికి కృషి చేయండి. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ప్రార్థనలు చేసి ప్రయోజనం పొందండి. (బుఖారీ)

ఎవరైనా ఇస్లాం స్వీకరించినట్లయితే, అతను తన పాత జీవితం మరియు నమ్మకాల గురించి పశ్చాత్తాపపడతాడు. ఇస్లాంలో చేరడానికి ముందు చేసిన పాపాల గురించి పెద్దగా చింతించాల్సిన అవసరం లేదు, అతను ఇస్లాంలో చేరినప్పుడు అతని ఆచరణల దస్తావేజు తల్లి గర్భము నుండి అప్పుడే జన్మించిన నవజాత శిశువు వలె (పాపాలు లేకుండా) శుభ్రంగా ఉంటుంది.

ఇస్లాం బోధనలను అనుసరించడం యొక్క ప్రాముఖ్యత

ముస్లింగా ఉండటం అంటే ఏమిటో మీరు తెలుసుకోవాలి మరియు నిజమైన ఇస్లామీయ నీతి నియమాల ప్రకారం జీవితం గడపటం ప్రారంభించాలి. ఖుర్ఆన్ మరియు హదీసులు (ప్రవక్త సూక్తులు) రెండూ ఇస్లాంను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాయి.

అల్లాహ్ దేవుడు ఇలా అంటున్నాడు:

''నిస్సందేహంగా ఇస్లాం మాత్రమే అల్లాహ్ వద్ద సమ్మతమైన ధర్మం'' ...

(ఖుర్ఆన్ 3:19)

''ఎవరయినా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయినవారిలో చేరిపోతాడు''. (ఖుర్ఆన్ 3:85)

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు:

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరొకడు లేడు. అతను ఎలాంటి భాగస్వామి లేకుండా ఉన్నాడు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆయన సందేశహరుడు మరియు భక్తుడు. యేసు (ఆయనపై శాంతి కలుగు గాక) దేవుని సందేశహరుడు, దేవుని వాక్యాలు తల్లి మరియంపై అనువదించబడ్డాయి మరియు దాని ద్వారా సృష్టించబడ్డాడు. (దేవుడు "అయిపో" అని చెప్పి అతడిని సృష్టించాడు). స్వర్గం వాస్తవం అని, నరకాగ్ని నిజం అని, తదనుగుణంగా ఎవరు సాక్ష్యమిస్తారో, దేవుడు అతని కర్మల ప్రకారం స్వర్గంలో ప్రవేశింప చేస్తాడు. (బుఖారీ హదీసు గ్రంథం)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అన్నారు. ఎవరైతే అల్లాహ్ తప్ప నిజ ఆరాధనకు అర్హుడు మరెవరూ లేరని సాక్ష్యమిస్తారో, అల్లాహ్ అతన్ని శాశ్వత నరకాగ్ని నివాసం నుండి నిషేధిస్తాడు.

ముస్లింగా ఉండటానికి కొన్ని ముఖ్యమైన ప్రాథమిక సూత్రాలు

ధర్మబద్ధమైన ఆచరణలను అంగీకరించడం (అనగా షహాదాను ఒప్పుకోవడం) ఈ క్రింది రెండు షరతులు నెరవేర్చడంపై ఆధారపడి ఉంటుంది.

1. ఆచరణలు చేయడం యొక్క ఉద్దేశ్యం పూర్తిగా అల్లాహ్ కోసమే అయి ఉండాలి. కీర్తి కోసమో లేక ప్రశంసల కోసమో చేయకూడదు.

2. అల్లాహ్ యొక్క చివరి సందేశహరుడు, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క సున్నత్ (మార్గనిర్దేశం) ఆధారంగా అన్ని ఆచరణలు తప్పక నెరవేర్చాలి.


మీకు తెలిసిన ఈ విషయాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉన్నది. తెలియని వాటిని తెలుసుకోవడానికి కూడా మీరు సమయాన్ని కేటాయించాలి.

ఒకవేళ మీరు ముస్లిం కాకపోతే, ఇస్లాం గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించడం మరియు ఇస్లాం ధర్మంలో మీకు అర్థం కాని విషయాల గురించి ధర్మం తెలిసిన వారి నుండి వివరణ కోరడం మీ బాధ్యత.

"- ఒకవేళ మీకు తెలియకపోతే (గ్రంథ) జ్ఞానం గల వారిని అడిగి తెలుసుకోండి". (ఖుర్ఆన్ 16:43)

ఓ! అల్లాహ్, నీవే మార్గం చూపేవాడివి. నీ సరైన మార్గాన్ని వారికి సులభంగా అర్థమయ్యేలా చేయి! వారిని నీ మార్గంలోకి ప్రవేశింపజేయి!

సకల పొగడ్తలు నీకే! నీకే బాగా తెలుసు! మా మొరలను బాగా వినేవాడవు.







ఓ విశ్వసించిన ప్రజలారా!

మీరు కర్తవ్యపాలనగా అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు అల్లాహ్ కు విధేయులుగా (ముస్లింలుగా) ఉన్న స్థితిలో తప్ప మరణించకండి.

(ఖుర్ఆన్ 3:102)







Quran
6 LANGUAGES

Scan here to read it

ఈసా మరియు మరియమ్
(వాలపై శాంతి కలుగుగాక)
గురించి ఖురాన్‌లో చెప్పిన యదార్థాలు

చదవడానికి ఇక్కడ స్కాన్ చేయండి

దేవుడు ఉన్నాడా?
ఆయన ప్రత్యక్షమవుతాడా?

చదవడానికి ఇక్కడ స్కాన్ చేయండి

What happens after Death?
2 stages of Life
(Life in buried place & Life after resurrection)
Hell? or Heaven?

Scan here to read it

Prophet Muhammad
The Last Messenger

Scan here to read it

Its for you!
Fellow Muslims!!

Scan here to read it

Are you also a seeker of True God?

Scan here to read it

Truths told in Quran about Jesus and Mary (peace be upon them).

Scan here to read it

Does God exist?
Will He show up?

Scan here to read it